# పోతూ పోతూ విభజన చిచ్చు పెట్టిన తెల్ల దొంగలు

## (ఆగష్టు 14న "విభజన విషాద స్మృతి దినం' సందర్భంగా)

అనాలోచితంగా, అజ్ఞానంగా, వివాదాస్పదంగా, అకారణంగా, విభజించి విచ్ఛిన్నం చేయాలనే దుర్బుద్ధితో అఖండ భారతాన్ని ఇండియా, పాకిస్థాన్‌గా అశాస్త్రీయ రాజకీయ విభజన కారణంగా నాటి ప్రజలు పడ్డ బాధలు, విద్వేషాలు, హింసాగ్నిలో లక్షల ప్రజలు నిర్వాసితులు కావడం, మాన ప్రాణాలు కోల్పోవడం హిందుస్థాన్‌లో ఓ మహావిషాద మరువలేని ఘటన. మతపరంగా విభజన కోరిన ముస్లిమ్‌లు పాకిస్థాన్ స్వాతంత్ర్య దినాన్ని 14 ఆగష్టున పాటిస్తున్నారు. శవాల కుప్పలు, ధౌర్జన్యకర విషాదాల పునాదిగా జరిగిన విభజన దేశ చరిత్రలో ఓ చీకటి రోజు. 1947 ఆగష్టు 15 అర్ధరాత్రి లభించిన భారత స్వాతంత్ర్యానికి సంబరాలు చేసుకోవాలో, విభజన విష వలలో చిక్కిన అమాయక ప్రజల మాన ప్రాణాలను చూసి దుఃఖించాలో తెలియని దుస్థితి నాటి బాధ్యతగల భారతీయ పౌరుడిది.

### విభజన గాయాల నడుమ స్వాతంత్ర్యం:

బ్రిటీష్ పాలకులు వ్యాపార బుద్ధితో ప్రవేశించి, దేశ సంస్కృతీ వారసత్వాలను నాశనం చేసి, దేశ సంపదను పీల్చేసి, శవాల దిబ్బలను మిగిల్చి వెళ్ళిన దుర్దినమది. ముఖంపై స్వాతంత్ర్యం దక్కిందనే సంతోషం, మదిలో విభజన చేసిన గాయాల బాధల నడుమ దేశం పరాయి పాలన నుండి విముక్తం అయ్యింది. విభజన అకాలంలో జరిగిన హింసాత్మక ఘటనలు, మారణహోమాలు భారతీయులపై చెరగని శాశ్వత మచ్చలుగా మిగిలిపోయాయి. అఖండ భారతదేశ విభజన అత్యధిక మానవ వలసలను చవి చూసింది. లక్షల కుటుంబాలు, దాదాపు 2 కోట్ల ప్రజలు తమ తమ వారసత్వంగా వచ్చిన పల్లెలు, పట్టణాలు, నగరాలు, జన్మ భూములను వదిలి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కొత్త జీవితాలను వెతుక్కోవలసిన దుస్థితి వచ్చింది.

### పోతూ పోతూ విభజన చిచ్చు పెట్టిన తెల్ల దొంగలు:

దేశ విభజన సమయంలో జరిగిన రక్తపాతం, హింసోన్మాదానికి, అరాచక అకృత్యాలకు బలైన భరతమాత బిడ్డలను స్మరించుకోవాలనే సదభిప్రాయంతో ప్రతి ఏట 14 ఆగష్టున 'విభజన విషాద స్మృతి దినం (పార్టీషన్ హారర్స్ రిమెంబ్రెన్స్ డే)' పాటించాలని నిర్ణయించడం సముచితమే కాదు హర్షదాయకం కూడా. 15 ఆగష్టు 1947 స్వాతంత్ర్య సంబరాల వేదికగా మహాత్మాగాంధీ మాట్లాడుతూ 'రెండు దశాబ్దాల తెల్ల దొంగల దాస్య శృంఖలాలను ఛేదించుకొని, బానిస బతుకులకు చరమగీతం పాడుతూ భారతీయులు స్వేచ్ఛావాయువులు పీల్చాలంటూనే, దేశ విభజనకు అంగీకరించాలి' అని కోరారు. గత 74 ఏండ్లుగా విభజన గాయాలను మర్చిపోలేనప్పటికీ, సమగ్రాభివృద్ధి దిశగా నిరంతరం నడిచే ప్రగతి పయనాలు సాగుతున్నాయి.

### పెనుశాపాలైన అశాస్త్రీయ విభజన రేఖలు:

భారతదేశం పట్ల కనీస జ్ఞానం లేని బ్రిటీష్ లాయర్ 'సర్ సిరిల్ రెడ్‌క్లిఫ్' అఖండ భారత పటంపై గీసిన దేశ సరిహద్దు గీతలు కోట్ల ప్రజల పట్ల పెనుశాపాలుగా మారడంతో పాటుగా, మన గుండెల్ని నేటికి విషాద సంద్రంలో ముంచేస్తూనే ఉన్నాయి. సువిశాల భారత విభజనతో ఇండియా, పాకిస్థాన్ (ఈస్ట్ అండ్ వెస్ట్ పాకిస్థాన్)గా ఏర్పడ్డాయి. ముస్లిమ్‌లు అధికంగా ఉన్న పంజాబ్ ప్రాంతాన్ని వెస్ట్ పాకిస్థాన్(నేటి ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ పాకిస్థాన్)గా, ముస్లిమ్‌లు అధికంగా ఉన్న బెంగాల్ ప్రాంతాన్ని ఈస్ట్ పాకిస్థాన్‌గా (నేటి పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ బంగ్లాదేశ్) వేరు చేశారు. ఈస్ట్ పాకిస్థాన్ ప్రజల కోరిక మేరకు 1971లో ఇండో-పాక్ యుద్ధంలో బంగ్లాదేశ్‌ను విముక్తం చేయడంలో కూడా భారత దేశం 2,500-3,843 మంది సైనికుల ప్రాణాలు కోల్పోవడం, 12,000 మంది జవాన్లు గాయాల పాలుకావడం, అపార ఆర్థిక నష్టాన్ని భరించడం చూశాం. 1947లో జరిగిన దేశ విభజన ప్రపంచ చరిత్రలో అతి పెద్ద హింసాత్మక, రక్తం ప్రవహించిన అర్థరహిత రాజకీయ మానవ వలసగా చరిత్రకారులు పేర్కొంటారు. మిలియన్ల మానవ వలసలు, లక్షల మరణాలు, వేల మానభంగాలతో అత్యంత అమానవీయంగా దేశ విభజన మరువలేని విషాదాన్ని మిగిల్చింది. పాకిస్థాన్ ప్రాంత హిందువులు, సిక్కులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని భారత సరిహద్దుల్లోకి పరుగులు తీయడం, భారత్‌లోని ముస్లిమ్‌లు అధికంగా ఇక్కడే ఉండాలని నిర్ణయించుకోవడం కూడా విస్మయంతో చూశాం.

### లక్షల మరణాలు, మిలియన్ల వలసలు:

నాటి వాషింగ్టన్ పోస్ట్ పత్రిక కథనం ప్రకారం, అశాస్త్రీయ మత రాజకీయాల ఆధారంగా చేసిన దేశ విభజనలో 2 లక్షల నుంచి 20 లక్షల వరకు ప్రాణాలు కోల్పోయి ఉంటారని, 10 నుంచి 20 మిలియన్ల మానవ వలసలు జరిగాయని అంచనా వేసింది. విభజనతో ప్రాణత్యాగాలు, జీవనోపాధులు కోల్పోయిన భారతీయుల వలసల వల్ల దేశ విద్య, ఆర్థిక స్థితులపై అధిక ప్రభావం పడింది. హిందువుల ఇండ్లను కాల్చి వేయడం, సంపదను దోచుకోవడం, మహిళల్ని రేప్ చేయడం, పిల్లల్ని కసాయి కత్తులను బలి చేయడం, రక్తంతో నిండిన రైళ్లు సవాల కుప్పల్ని రవాణ చేయడం, ప్రయాణీకులను నిర్దాక్షిణ్యంగా మత వివక్షతో చంపేయడం లాంటి అమానవీయ ఘటనలు చవి చూసింది భారత విభజన విషాదం.

ఐరాస అంచనా ప్రకారం విభజన విషాదంలో 14-20 మిలియన్ల అమాయక హిందువులు, సిక్కులు, ముస్లిమ్‌లు కాలినడకన బిడ్డల్ని సంకన ఎత్తుకొని, మూటముల్లె సర్ది నెత్తిన పెట్టుకొని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని సరిహద్దులు దాటడం అత్యంత అమానవీయ ఘోరంగా చరిత్ర పుటల్లో నిలిచింది. నాడు ప్రతి ఒక్క అమానవీయ విద్రోహి నరరూప రాక్షసుడిగా ప్రవర్తించాడంటూ భయానక దుర్ఘటనలను గుర్తు చేసుకున్నారు నాటి అమాయక భారతీయ పౌరులు. భరతమాత బిడ్డలుగా, దేశభక్తి ఉప్పొంగే పౌరులుగా మనందరం ప్రతి ఏట 14 ఆగష్టు రోజున 'విభజన విషాద స్మృతి దినం' పాటించడం మన కనీస కర్తవ్యంగా భావిద్దాం, పరమతసహనాన్ని జీర్ణించుకుందాం, సామరస్యంగా జీవిద్దాం, శాంతియుతంగా పయనిద్దాం.

జై జవాన్ ; జై కిసాన్ ; జై హింద్ ; జై విద్వాన్.



- డా|| బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# నేల తల్లికి వందనం - ప్రతిజ్ఞ చేసిన మంత్రి, ప్రజా ప్రతినిధులు




అనంతపురం ఆగస్టు 14: అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా నా భూమి-నా దేశం అను నినాదంతో వసుధకు వందనం కింద నిర్వహించిన నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా శిలాఫలకం ఆవిష్కరించారు జిల్లా ఇంచార్జి మంత్రి , రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపీ తలారి రంగయ్య, జిల్లా కలెక్టర్ యం. గౌతమి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డి, ఎడిసిసి బ్యాంకు ఛైర్ పర్సన్ లిఖిత, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్లు కోగటం విజయ భాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నాలుగు అసెంబ్లీ నియోజవర్గాల సమీక్షా సమావేశం

అనంతపురంలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్ష సమావేశానికి హాజరయ్యారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఆయా నియోజకవర్గాల్లో కొనసాగుతున్న పనులు నిధులు ఇతర అంశాలపై చర్చించారు. రాయదుర్గం ఉరవకొండ అనంతపురం సింగనమల అధికారులు ఎమ్మెల్యేలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..వ్పటికీ మూడు నియోజకవర్గాల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించామన్నారు..ప్రాధాన్యత క్రమంలో పనులు అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. 90 శాతం పనులు పూర్తయిన అంశాల పై దృష్టి సారించాలని కోరారు. త్వరితగతిన పూర్తి చేయగలిగిన పనులు రెండో ప్రాధాన్యత లో పూర్తి చేయాలన్నారు. అధికారులకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని,ప్రతి అధికారి నిబద్ధతతో పనులు పూర్తి చేయాలని కోరారు..

# మంత్రి వేముల సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన మైనార్టీ నేతలు



నిజామాబాద్, ఆగష్టు 14: కేసీఆర్ జనరంజక పాలన,రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మోర్తాడ్ మండల కేంద్రానికి మరియు ఏర్గట్ల మండలం గుమ్మిర్యాల, నాగేంద్ర నగర్ గ్రామాలకు చెందిన మైనారిటీ నాయకులు,కార్యకర్తలు వేల్పూర్ మండలం మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఇవాల్టి నుంచి మీరు అంతా నా బిఆర్ఎస్ కుటుంబ సభ్యులని మీకు అన్ని విధాల తోడుగా ఉంటానని మంత్రి భరోసా కల్పించారు. మైనార్టీలను గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాత్రమే చుసాయని, కేసిఆర్ ప్రభుత్వం మైనార్టీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తోందని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పి మైనార్టీ పిల్లలు కూడా విద్యతో నైపు ణ్యం సాధించి, మేధస్సులో ప్రపంచ ంతో పోటీ పడేలా వారిని తీర్చిదిద్దు తున్నారని అన్నారు. మైనార్టీల్లో ఆయా వృత్తిదారుల అభివృద్ధి కోసం లక్ష రూపాయల మైనార్టీ బంధు కింద ఆర్థిక సహాయం కూడా కేసిఆర్ సర్కార్ అందిస్తోందని తెలిపారు. తెలంగాణ ఎప్పుడూ గంగా జమునా తెహజీబ్ అని మంత్రి వేముల స్పష్టం చేశారు.

అన్ని మతాలు,కులాలు ఓకే గొడుగుకింద ఏ తారతమ్యం లేకుండా కేసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తెలంగాణకు కేసిఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పునరుద్ఘాటిం చారు.మోర్తాడ్ నుండి చేరిన మైనారిటీ నాయకులు.. నవీద్,జాఫర్, నదీమ్, ముఖిత్, ఫారూఖ్, హాబీబ్,అబ్దుల్ సోహీద్, అజ్మత్,అజ్గార్ ,రఫిక్, సల్మా న్,కిజర్, ఫాహాద్, ఫయాజ్, సోహైల్, సమత్,షార్వాన్, ఆర్వాన్, ఆసీఎ,అసాన్, రీమాన్,ఇస్మా యిల్,అ ఫ్తాబ్, అసలామ్, దానిష్, అవిష్,ఇబ్బు, సోఎయాన్,అఫ్జల్, ఇమ్రాన్,సమీన్, చారి, జుబేర్,రాజు, నేహల్, సదానంద్ తదిత ఓరులు చేరారు..చేరికల కార్యక్రమంలో మోర్తాడ్ సర్పంచ్ ఆనంద్,జెడ్పిటిసి బద్దం రవి,డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న,ఎంపిటిసి రాజ్ పాల్,మోర్తా డ్ గ్రామ అధ్యక్షులు రమేష్ ,అజీజ్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.ఏర్గట్ల మండలం గుమ్మిర్యాల, తొర్తి గ్రామాల నుండి చేరిన వారు..జాకీర్, షేక్ బాబా, నహీద్, అన్వర్,జమల్, మోబిన్,సలీం, మక్బూల్,నహీద్ షేక్,అజీస్,ముస్తఫా, అంజద్,రహీం,షేక్ రహీం,బాబు మియ, అబ్దుల్లా.. చేరికల కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు పూర్ణానందం,నాగేంద్ర నగర్ సర్పంచ్ బాలాజీ ,స్థానిక మండల, గ్రామ నాయకులు,ప్రజా ప్రతినిధులు.

# 77వ స్వాతంత్ర్య దినోత్సవాలకు సర్వం సిద్ధం

## ప్రతిష్టాత్మక ఎర్రకోట నుంచి వేడుకలకు నేతృత్వం వహించనున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, ఆగష్టు 14:భారత 77వ స్వాతంత్ర్య దినోత్సవాల నేపథ్యంలో 2023 ఆగస్టు 15న ఢిల్లీలోని ప్రతిష్టాత్మక ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జాతికి నాయకత్వం వహిస్తారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, చరిత్రాత్మక స్మారకం బురుజుల నుంచి పౌరుల నుద్దేశించి సంప్రదాయ ప్రసంగం చేస్తారు. అలాగే 2021 మార్చి 12న గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోగల సబర్మతి ఆశ్రమం నుంచి ప్రధాని ప్రారంభించిన 'స్వాతంత్ర్య అమృత మహోత్సవ' వేడుకలు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవంతో పరిసమాప్తమవుతాయి. తద్వారా భారతదేశం మరోసారి 'అమృత కాలం'లోకి ప్రవేశిస్తుంది. ఈ మేరకు 2047కల్లా దేశాన్ని 'వికసిత భారతం'గా రూపుదిద్దాలన్న శ్రీ నరేంద్ర మోదీ కలను సాకారం చేసే సంకల్పం పునరుత్తేజం పొందుతుంది. ఈసారి 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అనేక కొత్త కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతోపాటు నిరుటితో పోలిస్తే ఈ ఏడాది పెద్ద సంఖ్యలో అతిథులను ఆహ్వానించారు.

ప్రత్యేక అతిథులు

ఎర్రకోట వద్ద నిర్వహించే వేడుకలలో పాల్గొనేందుకు వివిధ రంగాల నుంచి జీవిత భాగస్వాములుసహా సుమారు 1,800 మందిని ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించారు. 'జన భాగస్వామ్యం' పేరిట ప్రభుత్వం అనుసరిస్తున్న దార్శనిక కార్యక్రమానికి అనుగుణంగా ఈ ఆహ్వానం పంపబడింది. ఈ ప్రత్యేక అతిథులలో ఉజ్వల గ్రామాల నుంచి 400 మంది సర్పంచులు సహా 660 మందికిపైగా ఆహ్వానితులున్నారు. అలాగే రైతు ఉత్పత్తిదారు సంస్థల నుంచి 250 మంది; ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం-ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి పథకం కింద 50 మంది వంతున; కొత్త పార్లమెంట్ భవనంసహా సెంట్రల్ విస్టా ప్రాజెక్టు నిర్మాణంలో పాల్గొన్న 50 మంది శ్రమ యోగులు (కార్మికులు); సరిహద్దు రోడ్ల నిర్మాణం, అమృత సరోవరాల తవ్వకం, ఇంటింటికీ నీరు పథకం వగైరాలలో పాల్గొన్న 50 మంది ఖాదీ కార్మికులు; ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, నర్సులు, మత్స్యకారుల నుంచి 50 మంది వంతున వీరిలో ఉన్నారు. ఈ ప్రత్యేక అతిథులలో కొందరు జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించడంతోపాటు రక్షణశాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్‌తో భేటీ అవుతారు. వీరే కాకుండా ప్రతి రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం నుంచి 75 జంటలు సంప్రదాయ వస్త్రధారణతో ఎర్రకోటలో వేడుకలు తిలకించేందుకు ఆహ్వానించబడ్డారు.

సెల్ఫీ ప్రదేశాలు

సందర్శకులు స్వీయ చిత్రాలు (సెల్ఫీ) తీసుకునేందుకు 12 నిర్దిష్ట ప్రదేశాలను ప్రకటించారు. ఈ మేరకు "నేషనల్ వార్ మెమోరియల్, ఇండియా గేట్, విజయ్ చౌక్, న్యూఢిల్లీ రైల్వే స్టేషన్, ప్రగతి మైదాన్, రాజ్ ఘాట్, జామా మసీదు/రాజీవ్ చౌక్/ఢిల్లీ గేట్ మెట్రో స్టేషన్లు, ఐటిఓ మెట్రో గేట్, నౌబత్ ఖానా, షీష్ గంజ్ గురుద్వారా ప్రాంతాలను వివిధ పథకాలు-ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతిబింబించేలా సిద్ధం చేశారు.

వథకాలు/కార్యక్రమాల జాబితాలో: ప్రపంచ ఆశాకిరణం: టీకాలు-యోగా; ఉజ్వల యోజన; అంతరిక్ష శక్తి; డిజిటల్ భారతం; నైపుణ్యం భారతం; అంకుర భారతం; స్వచ్ఛ భారతం; సశక్త భారతం-నవ భారతం; శక్తియుత భారతం; ప్రధానమంత్రి ఆవాస్ యోజన; జల్ జీవన్ మిషన్.

మరోవైపు వేడుకల్లో భాగంగా ఆగస్టు 15 నుంచి 20 వరకు 'మైగవ్' (ఓఎఉనీల) పోర్టల్‌లో రక్షణ మంత్రిత్వ శాఖ ఆన్‌లైన్ సెల్ఫీ పోటీ నిర్వహిస్తుంది. ఇందులో పాల్గొనేవారు 12 ప్రసిద్ధ ప్రదేశాల్లో తీసుకున్న ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ సెల్ఫీలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. ఈ పోటీ ఆధారంగా ప్రతి ప్రదేశంలోని సెల్ఫీ ఆధారంగా 12 మంది విజేతలను ఎంపిక చేసి, తలా రూ.10,000 వంతున నగదు బహుమతి అందజేస్తారు.

### ఇ-ఆహ్వానాలు

అధికారిక ఆహ్వానాలన్నీ 'ఆమంత్రణ్' పోర్టల్ (www.aamantran.mod.gov.in) ద్వారా ఆన్‌లైన్‌లో పంపబడ్డాయి. మొత్తంమీద ఈ పోర్టల్ ద్వారా 17,000 ఇ-ఆహ్వాన పత్రికలు జారీ చేయబడ్డాయి.

### వేడుకలు

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఎర్రకోటకు చేరుకోగానే రక్షణశాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్, కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమానే ఆయనకు స్వాగతం పలుకుతారు. ఢిల్లీ ప్రాదేశిక లెఫ్టినెంట్ జనరల్/జనరల్ ఆఫీసర్ కమాండింగ్ (జిఒసి) ధీరజ్ సేఠ్‌ను ప్రధానమంత్రికి రక్షణశాఖ కార్యదర్శి పరిచయం చేస్తారు. అటుపైన 'జిఒసి' ఢిల్లీ ప్రాదేశిక బలంగా శ్రీ నరేంద్ర మోదీకి గౌరవ వందనం సమర్పిస్తుంది. అలాగే సంయుక్త ఇంటర్-సర్వీసెస్, ఢిల్లీ పోలీస్ గార్డ్ బలగాలు ప్రధానికి వందన సమర్పణ చేస్తారు. ఆ తర్వాత ప్రధానమంత్రి సైనిక బలగాల గౌరవ వందనం స్వీకరిస్తారు.

ఈ గౌరవ వందన కవాతు బృందంలో ఆర్మీ, వైమానిక దళం, ఢిల్లీ పోలీసు విభాగం నుంచి ఒక్కొక్క అధికారితోపాటు 25 మంది సిబ్బంది; నావికాదళం నుంచి ఒక అధికారితోపాటు 24 మంది సిబ్బంది ఉంటారు. ఈ ఏడాది కవాతు సమన్వయ బాధ్యతను భారత సైన్యం నిర్వర్తిస్తుంది. గౌరవ వందనానికి మేజర్ వికాస్ సంగ్వాన్ నాయకత్వం వహిస్తారు. ప్రధానమంత్రి రక్షణ బృందంలోని సైనిక సిబ్బందికి మేజర్ ఇంద్రజీత్ సచిన్, నావికాదళానికి లెఫ్టినెంట్ కమాండర్ ఎం.వి రాహుల్ రామన్, వైమానిక దళానికి స్క్వాడ్రన్ లీడర్ ఆకాష్ గంగాస్ నాయకత్వం వహిస్తారు. ఢిల్లీ పోలీసు బృందానికి అదనపు డీసీపీ సంధ్యా స్వామి నేతృత్వం వహిస్తారు.

ప్రధానమంత్రి గౌరవ వందనం స్వీకరించాక ఎర్రకోట బురుజులపైకి చేరుకుంటారు. అక్కడ రక్షణశాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్‌తో పాటు సైనిక, నావికా, వైమానిక దళాల అధిపతులు జనరల్ మనోజ్ పాండే, అడ్మిరల్ ఆర్.హరికుమార్, చీఫ్ మార్షల్ వీ.ఆర్.చౌదరి స్వాగతం పలుకుతారు. 'జిఒసి' ఢిల్లీ ప్రాదేశిక సిబ్బంది ప్రధానమంత్రిని జాతీయ పతాకం ఆవిష్కరణ కోసం వేదిక వద్దకు సగౌరవంగా తీసుకెళ్లారు.

పతాకావిష్కరణ తర్వాత జాతీయ జెండా 'జాతి గౌరవ వందనం' అందుకుంటుంది. జాతీయ జెండా ఆవిష్కరణ సమయంలో, జాతి గౌరవ వందనం ఆచరించే వేళ ఒక 'జెసిఒ', 20 మంది ఇతర ర్యాంకులుగల ఆర్మీ వాద్యదళం జాతీయ గీతాన్ని ఆలపిస్తుంది. నాయబ్ సుబేదార్ జతీందర్ సింగ్ ఆధ్వర్యంలో ఈ దళం తమ నైపుణ్యం ప్రదర్శిస్తుంది.

జాతీయ పతాకం ఆవిష్కరణలో మేజర్ నికితా నాయర్, మేజర్ జాస్మిన్ కౌర్ ప్రధానమంత్రికి సహకరిస్తారు. దీనికి సమాంతరంగా ప్రసిద్ధ '8711 ఫీల్డ్ బ్యాటరీ' (వేడుకల విభాగం) వీర సైనికులు 21 తుపాకులు పేలుస్తారు. ఈ బృందానికి లెఫ్టినెంట్ కల్నల్ వికాస్ కుమార్ నాయకత్వం వహిస్తారు. నాయబ్ సుబేదార్ (ఎఐజి) అనూప్ సింగ్ గన్ పొజిషన్ ఆఫీసరుగా వ్యవహరిస్తారు.

ప్రధాని జాతీయ జెండా ఆవిష్కరిస్తుండగా జాతీయ పతాక దళంలోని ఐదుగురు అధికారులతోపాటు సైనిక, నావికా, వైమానిక దళాలుసహా ఢిల్లీ పోలీసు విభాగం నుంచి మొత్తం 128 మంది ఇతర ర్యాంకుల సిబ్బంది జాతీయ పతాకానికి జాతి వందనం ఆచరిస్తారు. ఆర్మీకి చెందిన మేజర్ అభినవ్ దేథా ఈ ఇంటర్-సర్వీసెస్ గార్డ్, పోలీస్ గార్డ్ కమాండ్‌గా వ్యవహరిస్తారు.

జాతీయ పతాక దళంలోని ఆర్మీ సిబ్బందికి మేజర్ ముఖేష్ కుమార్ సింగ్, నావికా సిబ్బందికి లెఫ్టినెంట్ కమాండర్ హర్‌ప్రీత్ మాన్, వైమానిక దళానికి స్క్వాడ్రన్ లీడర్ శ్రేయ్ చౌదరి నాయకత్వం వహిస్తారు. ఢిల్లీ పోలీసు బృందానికి అదనపు డీసీపీ శశాంక్ జైస్వాల్ నేతృత్వం వహిస్తారు.

ప్రధానమంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించగానే భారత వైమానిక దళానికి చెందిన రెండు మార్క్-ఎఎఎ ధ్రువ్ అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్లు వేదికపై పూలవర్షం కురిపిస్తాయి. వీటికి వింగ్ కమాండర్ అంబర్ అగర్వాల్, స్క్వాడ్రన్ లీడర్ హిమాన్షు శర్మ కెప్టెన్లుగా వ్యవహరిస్తారు.పూలవర్షం అనంతరం ప్రధానమంత్రి జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. ప్రసంగం ముగిశాక నేషనల్ క్యాడెట్ కోర్ (ఎన్‌సిసి) కేడెట్లు జాతీయ గీతాలాపన చేస్తారు. దేశవ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి 1,100 మంది బాలబాలికల (ఆర్మీ, నేవీ, వైమానిక) కేడెట్లు ఈ జాతీయ వేడుకలలో పాల్గొంటారు. జ్ఞానపథ్‌లో ఏర్పాటు చేసిన బెంచీలపై ఈ కేడెట్లు తెల్లని అధికారిక దుస్తులలో ఆసీనులవుతారు. ఇక యూనిఫాంలో ఉన్న ఎన్‌సిసి కేడెట్లు కూడా జ్ఞానపథ్ వద్దనే కూర్చుంటారు. కాగా, ఎర్రకోట వద్ద పుష్పాలంకరణలో జి-20 లోగో విశేషాకర్షణగా నిలవనుంది.

# గోల్డెన్ అవర్ విశ్వవ్యాపితం కావాలి - శ్రీలంక మంత్రి సతాశివమ్ వియలందేరన్




విజయవాడ, ఆగష్టు ఆగష్టు 14:: గోల్డెన్ అవర్ ప్రాజెక్టు విశ్వవ్యాపితం కావాలని శ్రీలంక ఆహార భద్రత, వాణిజ్య వ్యవహారాల శాఖ మంత్రి సతాశివమ్ వియలందేరన్ ఆకాంక్షించారు. ఎంజీరోడ్డులోని హోటల్ లో ఆదివారం జరిగిన గోల్డెన్ అవర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రమాదాల్లో గాయపడిన వారికి, పక్షవాతానికి గురైన వారికి, తల, మెదడు భాగాల్లో తీవ్రమైన గాయాలైన వారికి తొలి గంట వ్యవధిలో చికిత్సనందిస్తే మెరుగైన ఫలితాలను సాధించొచ్చని తెలిపారు. గోల్డెన్ అవర్ గా పేర్కొనబడే మొదటి గంట వ్యవధిలో సంపూర్ణ చికిత్సనందించేలా అత్యాధునిక సదుపాయాలు, అగ్రశ్రేణి వైద్య నిపుణులతో ప్రత్యేక న్యూరో విభాగాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడే సంజీవని లాంటి గోల్డెన్ అవర్ ప్రాజెక్టును విస్తృతం చేసేందుకు తమవంతు సహకారం అందిస్తామని సతాశివమ్ వియలందేరన్ హామీ ఇచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ, బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ స్ట్రోక్ సంభవించిన వెంటనే సరైన చికిత్సను అందించడం ద్వారా మంచి ఫలితాలు లభిస్తాయని, చికిత్స ఆలస్యమైతే ప్రాణాపాయానికి గానీ, జీవితకాల వైకల్యానికి గానీ దారి తీయవచ్చని అన్నారు. త్వరితగతిన చికిత్స తీసుకోవడం గురించి గోల్డెన్ అవర్ ద్వారా అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ముఖంలో పక్షవాత లక్షణాలు, సరిగా మాట్లాడలేకపోవడం, చేతులు పైకెత్తలేకపోవడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలో వున్న ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఒక అత్యవసర చికిత్సా విభాగాన్ని నెలకొల్పుతోందని వెల్లడించారు. సదరు క్రిటికల్ కేర్ యూనిట్లలో అత్యాధునిక వ్యాధి నిర్ధారణ సదుపాయాలు, అత్యవసర చికిత్సలు అందుబాటులో ఉంటాయని కృష్ణబాబు చెప్పారు.

అనంతరం, టిమా-సీఎంఎఐ చైర్మన్ ప్రొఫెసర్ ఎన్.కె. గోయల్ మాట్లాడుతూ మొదటి గంటలో సమగ్రమైన చికిత్సలందించి ప్రాణాలను కాపాడటం కోసం చేపట్టిన గోల్డెన్ అవర్ ప్రాజెక్టు విప్లవాత్మకమైనదని ప్రొఫెసర్ గోయల్ కొనియాడారు.

ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ గోల్డెన్ అవర్ ప్రాజెక్టు వైద్య రంగంలో నూతన అధ్యాయాన్ని ఆవిష్కరిస్తుందని అన్నారు.

బాలీవుడ్ నటీమణులు మౌబానీ సర్కార్, శ్రీ చక్రవర్తి మాట్లాడుతూ ప్రమాదాల్లో గాయపడిన వారికి, బ్రెయిన్ స్ట్రోక్ తదితర సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి గోల్డెన్ అవర్' ద్వారా అత్యున్నత శ్రేణి చికిత్సలు ఎంతో మేలు చేస్తాయని వెల్లడించారు. గోల్డెన్ అవర్ లాంటి ఆదర్శవంతమైన కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి. సుబ్రహ్మణ్యేశ్వర్ రావు, ప్రముఖ యూరాలజిస్టు డాక్టర్ కె. లలిత, ఇంటర్వెన్షనల్ న్యూరో సర్జన్ డాక్టర్ సుధీర్ సుగ్గల, ప్రముఖ బేరియాట్రిక్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ గొర్తి గణేష్, ఫార్చ్యూన్ మురళీ పార్క్ సీఎండీ ముత్తవరపు మురళీకృష్ణ, జీన్ పవర్‌ఎక్స్ ఎండీ డాక్టర్ కళ్యాణ్ రామ్ ఉప్పలపాటి తదితరులు పాల్గొన్నారు.

# భార్యను హత్య చేసి ఆత్మహత్య చేసుకున్న భర్త

కరీంనగర్, ఆగష్టు 14: కరీంనగర్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. సోమవారం మార్కండేయ కాలనీలో భార్యను చంపి భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యను హత్య చేసి అనంతరం భర్త ఉరి వేసుకుని ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తోంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ మార్కెండయ్య కాలనీ లో నివాసముంటున్న భార్య వేముల లావణ్య (42)ను భర్త వేముల ప్రవీణ్ (50) హత్య చేశాడు.. ఈ హత్య చేసి రెండు రోజులైంది.. అయితే ఎవరికీ తెలియకుండా భార్య మృతదేహాన్ని ఇంటిలోనే దాచి ఉంచాడు.. ఆదివారం నాడు హస్టల్ ఉండి చదువుకుంటున్నన కుమార్తెను చూసి నేటి ఉదయం ఇంటికి వచ్చాడు.. ఆ తర్వాత అతడు ఉరి వేసుకుని చనిపోయాడు .. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో 4 చిరుతపులి (పాంథెరా పార్డస్) చర్మాలను స్వాధీనం చేసుకున్న డైరెక్టరేట్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ)

న్యూఢిల్లీ, ఆగష్టు 14: జమ్మూ ఊ కాశ్మీర్ (జెడకె)లోని శ్రీనగర్‌లో కొన్ని ముఠాలు వన్యప్రాణుల అక్రమ వ్యాపారంలో పాలుపంచుకుంటూ, చిరుత పులి చర్మాలను అమ్మేందుకు సంభావ్య కొనుగోలుదారుల కోసం వెతుకుతున్నాయనే సమాచారం మేరకు కొంత కాలంగా నిర్దిష్ట నిఘాను పెంపొందించిన తర్వాత డైరెక్టొరేట్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) ఒక ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఇందుకు అనుగుణంగా ముఠా సభ్యులను పట్టుకునేందుకు పక్కా ప్రణాళికను రూపొందించారు.

కొనుగోలుదారులుగా నటిస్తూ, ముంబై జోనల్ యూనిట్ (గోవా ప్రాంతీయ యూనిట్) అధికారి ఒకరు జెడకెలోని శ్రీనగర్ చేరుకున్నారు.

అనేక విడతల బేరసారాల అనంతరం, అమ్మకందారులు శ్రీనగర్‌లోని దాల్ గేట్ సమీపంలో ముందస్తుగా నిర్ణయించిన ప్రాంతానికి తొలి పులి చర్మాన్ని తీసుకువచ్చారు. అనుకున్న ప్రాంతంలో పులి చర్మాన్ని తీసుకువెడుతున్న వ్యక్తిని నిఘాలో ఉన్న అధికారులు అడ్డుకున్నారు. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా, అతడి సహచరుడిని శ్రీనగర్‌లోని ఒక బహిరంగ ప్రదేశంలో అటకాయించారు. తొలి ముఠాను బందీ చేసిన తర్వాత మరొక విక్రయదారుల ముఠాతో తీవ్ర బేరసారాలను పలు విడతలలో నిర్వహించారు. రాత్రంతా బేరసారాలు సాగించిన తర్వాత, ముందస్తుగా అనుకున్న ప్రదేశానికి 3 పులి చర్మాలను తీసుకువచ్చేందుకు విక్రయందారులు తీసుకువచ్చేందుకు అంగీకరించారు. నిషిద్ధ వస్తువులను (3 పులి చర్మాలను) తీసుకుని వస్తున్న ముగురు వ్యక్తులను అధికారులు అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు. దగ్గరలో ఉన్న ఒక బహిరంగ ప్రదేశంలో ఈ లావాదేవీకి సంబంధించిన మరో ముగ్గురు వ్యక్తులు ఎదురు చూస్తున్నారనే వారి దగ్గర నుంచి సేకరించిన సమాచారం ద్వారా తెలిసింది. వెంటనే 2 అధికారుల బృందాన్ని పంపగా, వారు బహిరంగ ప్రదేశంలో ఎదురుచూస్తున్న 3 వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ చట్టవ్యతిరేక వ్యాపారంలో నిమగ్నమై ఉన్న ఒక సర్వీస్ కానిస్టేబుల్ సహా మొత్తం ఎనిమిదిమంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, మొత్తం 4 పులి చర్మాలను (పాంథెరా పార్డస్)ను స్వాధీనం చేసుకున్నారు. ఈ పులులను లడాఖ్, దోడా, ఉడిల నుంచి వేటాడినట్టు తొలి దర్యాప్తులో తెలిసింది.

వన్యప్రాణి (రక్షణ) చట్టం, 1972లోని సవరించిన సెక్షన్ 50 (1) (సి) కింద నాలుగు చిరుతపులి చర్మాలను స్వాధీనం చేసుకున్నారు.

వన్యప్రాణ (సంరక్షణ) చట్టం, 1972 కింద స్వాధీనం చేసుకున్న8 మంది నేరస్థులను, నిషిద్ధ వస్తువలను , వన్యప్రాణుల (రక్షణ) చట్టం,1972 కింద ప్రాథమిక దర్యాప్తులను పూర్తి చేసి వన్యప్రాణ సంరక్షణ విభాగం అధికారులకు అందచేశారు.

# సూర్యుడి అధ్యయనం కోసం ఆదిత్య ఎల్-1

బెంగుళూరు ఆగష్టు 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: చంద్రుడి అధ్యయనం కోసం చంద్రయాన్ ప్రాజెక్టును ఇస్రో చేపట్టిన విషయం తెలిసిందే. దానిలో భాగంగానే ఇటీవలే చంద్రయాన్-3 స్పేస్‌క్రాఫ్ట్‌ను కూడా ప్రయోగించింది. ప్రస్తుతం ఆ స్పేస్‌క్రాఫ్ట్ చంద్రుడి కక్ష్యలో ఉంది. ఇక ఇప్పుడు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ .. మరో చరిత్రకు శ్రీకారం చుడుతోంది. త్వరలో సూర్యుడి అధ్యయనం కోసం ఆదిత్య ఎల్-1(Aditya L-1) మిషన్‌ను చేపట్టనున్నది. అయితే ఆదిత్య ఎల్-1 మిషన్‌కు చెందిన ఫోటోలను సోమవారం ఇస్రో అప్‌డేట్ చేసింది. బెంగుళూరులో తయారైన ఆ శాటిలైట్ ఇప్పుడు శ్రీహరికోటకు చేరుకున్నది. తొట్టతొలి సారి సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఇస్రో సమాయాత్తమైంది. అయితే సెప్టెంబర్ మొదటి వారంలో ఆదిత్య ఎల్-1ను ప్రయోగించే అవకాశాలు ఉన్నాయి.

# గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో హర్ ఘర్ తిరంగా ప్రచారంలో కేంద్ర హోం మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, ఆగష్టు 14:ఈరోజు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో హర్ ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా తిరంగా యాత్రలో కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

శ్రీ అమిత్ షా తన ప్రసంగంలో అజాదిక అమృత్ మహోత్సవ్ సందర్భంగా వేలాది మంది చేతుల్లో త్రివర్ణ పతాకాన్ని పట్టుకుని నిల్చుని చూస్తుంటే ప్రతి చిన్నారిలో దేశభక్తిని పెంపొందించేందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేస్తున్న ప్రచారం కనిపిస్తోందని అన్నారు.

దేశంలోని యువత విజయం సాధిస్తోందని చెప్పారు. 2022 ఆగష్టు 15న దేశంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయని ఒక్క ఇల్లు కూడా లేదని, ప్రజలు పెద్ద సంఖ్యలో సెల్ఫీలు తీసుకున్నారని అన్నారు. దేశ ప్రజలు తమ ఇళ్ల వద్ద మళ్లీ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. గుజరాత్ నుంచి మట్టి, త్రివర్ణ పతాకాన్ని మోసుకొచ్చిన యువకులు ఢిల్లీకి చేరుకుంటారని చెప్పారు. ఈ యువత దేశం నలుమూలల నుంచి తీసుకొచ్చిన మట్టిని, త్రివర్ణ పతాకాన్ని ఢిల్లీలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి అందజేయనున్నారు. యువశక్తి ప్రతి గ్రామంలో గొప్ప భారతదేశం కోసం సంకల్పాన్ని కూడా వ్యాప్తి చేస్తుందని తెలిపారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉద్యమం దేశభక్తిని పెంపొందించే మాధ్యమంగా మారిందని అదేవిధంగా 'మేరి మాతి, మేరా దేశ్' కార్యక్రమం కూడా మన సంకల్పాన్ని నెరవేరుస్తుందని కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి అన్నారు. రాబోయే రోజుల్లో గొప్ప, అభివృద్ధి చెందిన మరియు స్వావలంబన కలిగిన భారతదేశాన్ని తయారు చేసేందుకు నవాయత్తమవ్వాలన్నారు. దేశప్రజలందరూ ఆగష్టు 13 నుంచి 15 వరకు తమ ఇళ్ల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఆన్‌లైన్‌లో సెల్ఫీలు అప్‌లోడ్ చేయాలని కేంద్ర హోంమంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రజల ఈ ప్రయత్నం మొత్తం దేశాన్ని గొప్పగా మార్చడానికి ఒక ప్రచారం అవుతుందని అభిప్రాయపడ్డారు. యువత తన ముందు నిలబడి ఉన్న ఉత్సాహాన్ని, ఈ ప్రచారం దేశభక్తిని ముందుకు తీసుకువెళుతుందని మరియు ప్రజలలో ముఖ్యంగా పిల్లలు మరియు యువతలో దేశాన్ని గొప్పగా మార్చాలనే సంకల్పాన్ని నింపుతుందని శ్రీ షా అన్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సంవత్సరంలో దేశ వ్యాప్తంగా దేశభక్తిని పెంపొందించే పనిని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేశారని శ్రీ అమిత్ షా అన్నారు. 2023 ఆగష్టు 15న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ముగుస్తుందని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం 15 ఆగస్టు 2023 నుండి 15 ఆగష్టు 2047 వరకు స్వాతంత్ర్య అమృత్‌కాల్‌ను జరుపుకుంటుందని తెలిపారు.

స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాల పూర్తయ్యేనాటికి దేశాన్ని అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా తీర్చిదిద్దుతామని..ముఖ్యంగా మన యువ తరానికి అమృత్ కాల్ చాలా ముఖ్యమైనదని శ్రీ షా అన్నారు. 1857 నుంచి 1947 వరకు 90 ఏళ్లలో యువ తరం స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపి దేశాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తం చేసిందని అదే విధంగా భారతదేశాన్ని గొప్పగా చేయడానికి 2023 నుంచి 2047 వరకు భారతమాతకు యువత అంకితం కావాలని అన్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సంవత్సరాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చాలా మంచి స్ఫూర్తితో దేశ ప్రజల ముందు ఉంచారని కేంద్ర హోం మరియు సహకార మంత్రి అన్నారు. 1857 నుంచి 1947 వరకు 90 ఏళ్ల కాలంలో లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు నిరంతరం పోరాడి తమ ప్రాణాలను త్యాగం చేసి దేశానికి విముక్తి కల్పించారన్నారు. ఫలితంగా గత 75 సంవత్సరాల నుండి మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉంది మరియు ప్రపంచవ్యాప్తంగా దూసుకుపోతోంది. ఈ స్వాతంత్ర్య పోరాటంలో చాలా మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను అర్పించారు అని శ్రీ షా అన్నారు. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ మరణాన్ని సంతోషంగా అంగీకరించి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ ఉరిశిక్షకు దిగారు. కులం, మతం, రాష్ట్రం, ప్రాంతం అనే తేడా లేకుండా దేశం కోసం జీవితాన్ని అర్పించిన 17 ఏళ్ల ఖుదీరామ్ బోస్.. మరోవైపు 80 ఏళ్ల బాబు కున్వర్ సింగ్ జీ 1857 యుద్ధంలో అమరులయ్యారు. మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం కేవలం త్యాగం మాత్రమే కాదని, ఇది మనందరికీ మరియు రాబోయే తరాలకు దేశ ఆశయం కోసం జీవించడం విలువైనదని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దేశం కోసం మనం చనిపోలేం కానీ దేశం కోసం మనం బ్రతకకుండా ఎవరూ ఆపలేరని చెప్పారు.

# నిరుపేదల అభివృద్దే సీఎం కేసీఆర్ ధ్యేయం - పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి



కరీంనగర్, ఆగష్టు 14: బీసీ కులాలు, నిరుపేదల అభివృద్ధి కోసమే సీఎం కేసీఆర్ బీసీ బంధు ప్రవేశపెట్టారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో 300 మంది బీసీ కులవృత్తి లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన బీసీలందరికీ రూ.లక్ష సాయం అందుతుందన్నారు. మొదటి విడుతగా నియోజకవర్గానికి 300 అందిస్తున్నామని, విడతల వారీగా అందరికీ చెక్కులు అందిస్తామన్నారు. ప్రభుత్వం అందించే పథకాలన్నీ ప్రజలకు చేరడంతోనే ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకం కులవృత్తులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నిరంతరంగా బీసీలకు సాయం అందుతుందన్నారు.

ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన జెడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, రైతు సమన్వయ సమితి నాయకులు, భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు మత్స్యకారులకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం

హైదరాబాద్, ఆగష్టు 14:ఈ సంవత్సరం ఆగష్టు 15న న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గతానికి భిన్నంగా ఉండబోతున్నాయి. గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, చారిత్రాత్మక ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమానికి హాజరుకావలసిందిగా దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 1800 మందికి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా ఆహ్వానం అందింది. కేంద్ర ప్రభుత్వ 'జన్ భగీదారి' దార్శనికతకు అనుగుణంగా, దేశంలోని ప్రతి వర్గానికి చెందిన ప్రత్యేక ఆహ్వానితులకు ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం, జాతిని ఉద్దేశించి ప్రధానమంత్రి చేసే ప్రసంగాన్ని వినే అవకాశం ఉంటుంది.

దేశ రాజధానిలో జరిగే వేడుకలను చూసేందుకు కేంద్ర మత్స్య మంత్రిత్వ శాఖ ఆహ్వానించిన 50 మంది మత్స్యకారుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు ప్రత్యేక ఆహ్వానితులు ఉన్నారు.

నెల్లూరు జిల్లాకు చెందిన కొలం గారి పోలయ్యకు కేంద్ర మత్స్య మంత్రిత్వ శాఖ నుంచి ప్రత్యేక ఆహ్వానం అందింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక అతిథిగా తనను ఆహ్వానించినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మత్స్యకారుల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసినందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

దేశ రాజధానిలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి రావలసిందిగా అనకాపల్లి జిల్లాకు చెందిన కొవిరి రమణకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆహ్వానం పలికింది. తమకు అందిన ఆహ్వానంపై కొవిరి రమణ ఆనందం వ్యక్తం చేశారు,

మత్స్యకారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందిస్తూ ప్రధాని మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# కోల్‌కతాలో జరుగుతున్న జీ-20 మంత్రుల సమావేశం సందర్భంగా కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు

న్యూఢిల్లీ, ఆగష్టు 14: కోల్‌కతాలో జరుగుతున్న జీ-20 మంత్రుల సమావేశం సందర్భంగా కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో యూకే భద్రతా శాఖ మంత్రి టామ్ తుగెన్‌ధాట్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. చర్చల్లో టామ్ తుగెన్‌ధాట్‌తో పాటు ఉన్నత స్థాయి బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి బృందం పాల్గొంది. రెండు దేశాల మధ్య సహకారాన్ని మరింత పెంపొందించడానికి కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

రెండు దేశాలు పారదర్శకమైన, అవినీతి రహిత సమాజాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. అవినీతిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశంలో కఠిన చర్యలు అమలు చేస్తున్నదని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

అవినీతి నిర్మూలన కోసం రెండు దేశాలు కృషి చేస్తున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. అవినీతిని నిర్మూలించడానికి అమలు జరుగుతున్న చర్యలను మరింత పటిష్టంగా అమలు చేసేందుకు రెండు దేశాల మధ్య సహకారం మరింత పెరగాలన్నారు. ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసీటీ)తో వివిధ రంగాలలో రెండు దేశాలు కలిసి పనిచేయడానికి రెండు దేశాల మధ్య విస్తృత సహకారం అవసరం అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ అగైనెస్ట్ కరప్షన్ ( యుఎన్‌సిఎసి )పై సంతకం చేసిన భారతదేశానికి , విదేశీ ప్రభుత్వ అధికారుల (విదేశీ లంచం) లంచానికి సంబంధించి యుఎన్‌సిఎసి లోని ఆర్టికల్ 16 ని అమలు చేయడానికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని బ్రిటన్ భద్రతా శాఖ మంత్రి టామ్ తుగెన్‌ధాట్ హామీ ఇచ్చారు. అంతర్జాతీయ వ్యాపార లావాదేవీలలో విదేశీ ప్రభుత్వ అధికారుల లంచాన్ని ఎదుర్కోవడంపై ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఆఇఅఆ) కన్వెన్షన్‌పై సంతకం చేయాలని ఆయన భారతదేశానికి సూచించారు. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ లో బ్రిటన్ సభ్యత్వం కలిగి ఉంది.

యుఎన్‌సిఏసిని భారత్ ఇప్పటికే ఆమోదించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

'ప్రపంచం సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొంటున్న సమయంలో జీ-20 అధ్యక్ష బాధ్యతలను భారతదేశం స్వీకరించింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం "వసుధైక కుటుంబం" స్ఫూర్తితో అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తుంది. అవినీతిని అరికట్టడానికి జీ-20 లో సభ్యత్వం కలిగి ఉన్న అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు రెండూ కలిసి పని చేయాలని నిర్ణయించాయి. అవినీతితో సహా ప్రపంచం ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యల పరిష్కారానికి జీ-20 సభ్య దేశాలు కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాయి ' అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

ప్రభుత్వ పనితీరు పారదర్శకంగా , జవాబుదారీతనంతో జరిగేలా చూసేందుకు చర్యలు తీసుకున్నట్లు డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. దీనిలో భాగంగా ఇ-గవర్నెన్స్‌ను అమలు చేయడం , ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీ కోసం ఆధార్ వ్యవస్థను అనుసంధానం చేయడం,వస్తు సేకరణ రంగంలో సంస్కరణలు అమలు చేయడం, ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజల హక్కులు తెలియజేయడం లాంటి చర్యలు అమలు జరుగుతున్నాయన్నారు.

జీ-20 అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ (ఆఅచిఉ) ఫోరమ్, సంబంధిత ఉమ్మడి సమావేశాలలో భారతదేశం పాల్గొని పూర్తి సహకారం అందిస్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

"భారతదేశం నాయకత్వంలో జీ 20 అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ మూడు ఉన్నత-స్థాయి సూత్రాలకు ఆమోదం తెలిపింది. మూడు వర్కింగ్ గ్రూప్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించింది. అవినీతికి వ్యతిరేకంగా పోరాటం లో అంతర్జాతీయ సహకారాన్ని సులభతరం చేయడం , జవాబుదారీతనాన్ని పెంపొందించడంలో కొనసాగుతున్న ప్రయత్నాలకు ఇది రాజకీయ ప్రేరణ ఇస్తుంది. "అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

# న్యూఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి హాజరు కానున్న 1800 మంది ప్రత్యేక అతిథులు

న్యూఢిల్లీ, ఆగష్టు 14:ఆగస్టు 15న ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యక్షంగా పాల్గొనడానికి, జాతీయ జెండాను ఎగుర వేసిన తర్వాత గౌరవనీయ ప్రధాన మంత్రి చేసే ప్రసంగాన్ని వినడానికి దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన 1800 మంది వ్యక్తులకు ప్రత్యేక ఆహ్వానాలు అందాయి. ఈ 1800 మంది ప్రత్యేక అతిథుల సమక్షంలో ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతాయి, ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. వైబ్రంట్ విలేజ్‌ల సర్పంచులు, ఉపాధ్యాయులు, నర్సులు, రైతులు, మత్స్యకారులు; సెంట్రల్ విస్టా ప్రాజెక్టు, అమృత్ సరోవర్, హర్‌ఘర్ జల్ వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో పని చేస్తున్న వ్యక్తులు ప్రత్యేక ఆహ్వానితుల్లో ఉన్నారు.

దేశవ్యాప్తంగా, కేంద్ర ప్రభుత్వ జల్ జీవన్ మిషన్ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న 50 మందికి కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఆహ్వానాలు పంపింది. ఆగస్టు 15న చారిత్రాత్మక ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను చూసేందుకు జీవిత భాగస్వాములతో కలిసి న్యూఢిల్లీ రావాలని ఆహ్వానాలు పంపింది. వీరిలో, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు ప్రత్యేక వ్యక్తులకు కూడా ఆహ్వానం అందింది.

కేంద్ర ప్రభుత్వ 'జన్ భాగీదారి' దార్శనికతకు అనుగుణంగా, దేశంలోని ప్రతి వర్గం ప్రజలకు ఎర్రకోటలో జరిగే వేడుకల్లో ప్రత్యక్షంగా పాల్గొనే, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి చేసే ప్రసంగాన్ని వినే అవకాశం కల్పించడం కోసం మంత్రిత్వ శాఖ ఈ ఆహ్వానాలు పంపింది.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆహ్వానితల్లో ఒకరైన శ్రీ మేడేపల్లి ప్రభాకర్ రావు స్వస్థలం కృష్ణా జిల్లా గుడివాడ మండలం. 2023 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యేందుకు తనకు ఆహ్వానం అందినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు, ఢిల్లీ వెళ్లేందుకు ఉత్సాహంగా ఉన్నారు.

చరిత్రాత్మక కార్యక్రమంలో పాల్గొనమని తనను ఆహ్వానించినందుకు గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి శ్రీ మేడేపల్లి ప్రభాకర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# గోపాలమిత్ర ఎంపికలో గోల్ మాల్ - న్యాయకోసం కలెక్టర్‌కు బాధితుడు ఫిర్యాదు



నిజామాబాద్, ఆగష్టు 14: నిజామాబాద్ జిల్లాలోని పశుసంవర్ధక శాఖలో గోపాలమిత్ర ఎంపికలో అవక తవకలు జరిగాయని? స్థానికేతరులకు అవకాశం కల్పించకుండా ఇతర జిల్లా వాసికి నియామకం చేశారని నాకు అన్యాయం జరిగిందని న్యాయం చేయాలని.. బాధితుడు జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది.. బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం సుంకిటి గ్రామానికి చెందిన బి. తరుణ్ కుమార్ గోపాలమిత్రకు దరఖాస్తు చేసుకున్నాడు. బాల్కొండ నియోజకవర్గానికి చెందిన పశుసంవర్ధిక శాఖలో గల గోపాలమిత్ర ఉద్యోగాని కోసం అభ్యర్థులు కావాలని గ్రామంలో కేంద్రాన్ని ఏర్పటు చేసారు. తరుణ్ కుమార్ గోపాలమిత్ర నియామకానికి గ్రామ సర్పంచ్ తీర్మానం పత్రంతో ఆసరా చేసుకొని సారంగపూర్లో గల ఆఒఖం ? కార్యాలయంలో దరఖాస్తు చేశాడు. మౌఖిక పరీక్ష ఉంటుందనీ కార్యాలయ సిబ్బంది చెప్పారు. పరీక్ష సమాచారాన్ని సదరు అభ్యర్థికి సమాచారం ఇవ్వలేదు. మౌఖిక పరీక్ష నిర్వహణ సమయాని కోసం అధికారులను సంప్రదిస్తే ఆ రోజు వాయిదా వేశాము అని తదుపరి 'చెప్తాం అని అక్కడ నుండి పంపించి వేసారు.

తీరా స్థానికేతరులకు అవకాశం కల్పించకుండా అధికారులు గ్రామ సర్పంచ్ తీర్మానం లేకపోయినా ఇతర జిల్లా వాసి అయిన కామారెడ్డి జిల్లా దోమకొండ మండలానికి చెందిన వ్యక్తిని ఎంపిక చేయడం పై అధికారుల తప్పిదం నిలువెత్తు సాక్ష్యం లా కనిపిస్తుందన్నారు? స్థానికులకు అవకాశం కల్పించాలన్న నిబంధనను అధికారులు తుంగలో తొక్కి ఇతర జిల్లా వాసిని ఎంపిక చేయడం పై అభ్యర్థి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రభుత్వం వెంటనే స్పందించి పశుసంవర్ధక శాఖలో అధికారుల అలసత్వం పై గోపాలమిత్ర ఎంపికపై ప్రత్యేక విచారణ చేసి నాకు న్యాయం చేయాలని బాధితుడు తరుణ్ కుమార్ ప్రజావాణిలో తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు

# అభివృద్ధిని చూడలేని కబోదులు.. కాంగ్రెస్, బీజేపీ నేతలు : మంత్రి తలసాని విమర్శలు

న్యూఢిల్లీ, ఆగష్టు 14:తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కండ్ల ముందు కనిపిస్తున్నా బీజేపీ, కాంగ్రెస్ నేతలు కండ్లు ఉండి కూడా చూడలేని కబోదులుగా మారారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమావేశం ఆదివారం జరిగింది. కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఇండ్లు లేని పేద ప్రజల కోసం నగరంలో ప్రభుత్వం లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల వద్ద ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మీకు కనిపిస్తలేవా అంటూ ప్రశ్నించారు.

ఎన్నికలు సమీపిస్తుండడంతో మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నాలుగున్నర సంవత్సరాల నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. పేదల బాగోగుల గురించి ఆలోచించే గొప్ప మనసున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆయన ఆలోచనలతోనే డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించినట్లు వివరించారు. లబ్ధిదారుడిపై పైసా భారం పడకుండా ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఉచితంగా అందజేసిందన్నారు.

45సంవత్సరాల పాటు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ పట్టించుకోకుండా నేడు ఎన్నికలు వస్తుండడంతో అది చేస్తాం ఇది చేస్తామని వస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నంత కాలం పదవులను కాపాడుకోవడం, తమ వారి బాగుకోసమే కాంగ్రెస్ నాయకులు పరితపించారని ఆరోపించారు. కేసీఆర్ నాయకత్వంలో అద్భుతమైన పాలన సాగుతుందని, ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకం దేశంలోనే పెద్ద కదలికను తీసుకువస్తుందన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఈ పథకం అమలు కోసం ప్రజల నుండి డిమాండ్ రాబోతుందని మంత్రి శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా కార్యక్రమాన్ని చేపట్టాల్సిన పరిస్థితి వస్తుందన్నారు

# తిరుమలలో చిక్కిన చిరుత

తిరుపతి, ఆగష్టు 14:ఇటీవల తిరుమలలో బాలికపై దాడి చేసి చంపేసిన చిరుత చిక్కింది. బాలిక మృతి నేపథ్యంలో ఘటనాస్థలితో పాటు చుట్టుపక్కల మూడు బోన్లతో పాటు సీసీ కెమెరాలను అటవీశాఖ సిబ్బంది ఏర్పాటు చేశారు.

ఈ క్రమంలో తిరుమల-అలిపిరి కాలినడక మార్గంలోని ఏడో మైలు వద్ద ఏర్పాటు చేసిన బోనులో సోమవారం తెల్లవారుజామున చిరుత చిక్కింది. అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతానికి చేరుకుని పరిశీలిస్తున్నారు.

శుక్రవారం నెల్లూరు జిల్లాకు చెందిన లక్షిత అనే ఆరేళ్ల బాలిక తన తల్లిదండ్రులతో అలిపిరి నడక మార్గంలో వెళ్తుండగా చిరుత దాడి చేసి పొట్టన పెట్టుకుంది. ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. గత జూన్‌లోనూ ఓ చిన్నారిపై దాడి చేసిన చిరుతను బంధించి కల్యాణ్ ట్యాంకు సమీపంలోని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. కాగా, చిరుతను తిరుపతి ఎస్వీ జూపార్క్‌కు (తరలిసామని టీటీడీ ఈవో ధర్మారెడ్డి చెప్పారు. బోనులో చిక్కే క్రమంలో అది స్వల్పంగా గాయపడిందని, ఎస్వీ జూపార్కులో చికిత్స అందిస్తామన్నారు. అనంతరం అది మ్యాన్ ఈటర్ అవునా కాదా అనేదానిపై పరీక్షలు చేస్తామని తెలిపారు. కాగా, పట్టుబడిన చిరుతను ఎక్కడ వదలాలన్న అంశంపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు

# స్కూటీ -లారీ ఢీ-అన్నదమ్ములు మృతి..

అమరావతి, ఆగష్టు 14:జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందిన సంఘటన గుంటూరు చిలకలూరిపేట జాతీయ రహదారిపై యడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామ సమీపంలో ఉన్న కృష్ణగంగ స్పిన్నింగ్ మిల్ వద్ద చోటు చేసుకుంది. సోమవారం ఉదయం చిలకలూరిపేట మండలం కట్టుబడి వారి పాలెం గ్రామానికి చెందిన మోపూరు రమేష్ బాబు(31) మోపూరు బాలకృష్ణ(28) ఇద్దరు అన్నదమ్ములు స్కూటీపై చిలకలూరిపేట నుండి గుంటూరు రైల్వే స్టేషన్ కి వెళుతుండగా కృష్ణ గంగ స్పిన్నింగ్ మిల్ వద్దకు రాగానే గుంటూరు వెళుతున్న ఐచర్ లారీ స్కూటీని వెనకనుండి గట్టిగా ఢీకొట్టడంతో స్కూటీ మీద ఉన్న ఇద్దరు రోడ్డుపై పడ్డారు.

ఆయువకులను లారీ ఎక్కి తొక్కింకి 50 అడుగుల మేర ఇద్దరు యువకులను తీర్చుకొని వెళ్ళింది. ఇద్దరు యువకులు తలలు నుజు నుజ్జు అవటంతో అక్కడికడే మృతి చెందారు. మృతి చెందిన యువకులను పోస్టుమార్ట్ నిమిత్తం యడ్లపాడు పోలీసులు చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆ ప్రమాద వార్త కుటుంబ సభ్యులకు తెలియడంతో తల్లిదండ్రులు, ముతుడు రమేష్ భార్య, బంధువులు శోకసముద్రంలో విలవిలలాడారు కట్టుబడి వారి పాలెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

మోపురి రమేష్ బాబుకి గత రెండు సంవత్సరాల క్రితం వివాహం అయింది. అతనికి ఆరు నెలల పాప కలదు. మోపురి బాలకృష్ణ కి ఈ మధ్యనే సొంత అక్క కూతురితో వివాహం నిశ్చయమైనది వచ్చే శ్రావణమాసంలో వివాహం జరగాల్సి ఉంది. మృతుల తల్లిదండ్రులు మోపురి చిన్న కృష్ణారావు గోవిందములకు ముగ్గురు సంతానం. మొదటి సంతానం కూతురు కాగా ఇరువురు కుమారులు మృతి చెందారు. మోపురి రమేష్ బాబు వైజాగ్ లో సి ఆర్ పి ఎఫ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మోపురి బాలకృష్ణ చిలకలూరిపేట నియోజకవర్గం లోని నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో రైల్వే గేట్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు.

## 450 డ్రోన్‌లతో అట్టహాసంగా..
# పాలమూరులో ఆకట్టుకున్న ప్రదర్శన



మహబూబ్‌నగర్, ఆగష్టు 14: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మినీ ట్యాంక్‌బండ్‌పై ఆదివారం నిర్వహించిన డ్రోన్ షో ఆకట్టుకున్నది. విలువైన 450 డ్రోన్లతో ప్రదర్శన ప్రారంభమవుతున్న సమయంలో ట్యాంక్‌బండ్ ప్రాంగణమంతా జై తెలంగాణ.. జై కేసీఆర్.. జై శ్రీనివాస్‌గౌడ్ నినాదాలతో హోరెత్తింది. ఈ ప్రదర్శనకు ఉమ్మడి జిల్లా విద్యార్థులు, ప్రజలు ప్రత్యేక వాహనాల్లో తరలొచ్చారు.

**అందరూ గర్వపడేలా అభివృద్ధి: మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

మాది మహబూబ్‌నగర్ అనే గౌరవంగా చెప్పుకునేలా జిల్లాను మరింత అభివృద్ధి చేసుకుందామని పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పెద్ద చెరువు అని ముందుగా పిలుచుకునే మినీ ట్యాంక్‌బండ్‌పై మనిషి నడిచేందుకు కూడా వీలు ఉండేది కాదని, నేడు ట్యాంక్‌బండ్ చుట్టూ రోడ్డుతోపాటు ఐలాండ్, శిల్పారామం, సస్పెషన్ బ్రిడ్జిని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఐటీ టవర్ ఏర్పాటుతో ఎంతోమందికి ఉపాధి లభిస్తుందన్నారు. సూపర్ స్పెషాలిటీ దవాఖానను అత్యాధునిక టెక్నాలజీతో నిర్మిస్తున్నామని, క్యాన్సర్‌తోపాటు పలు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. సెప్టెంబర్‌లో మెగా జాబ్‌మేళా నిర్వహించి, అప్పుడే ఆర్డర్ కాపీలు అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మాయమాటలు చెప్పేటోళ్లు వస్తారని, వారిని నమ్మాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్‌కు సమానంగా పాలమూరును అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

**ప్రదర్శించిన చిత్రాలు..**

సాయంత్రం 7:35 గంటలకు ప్రారంభమైన షో 12 చిత్రాల ప్రదర్శన అనంతరం 7:47గంటలకు ముగిసింది. తెలంగాణ, మహబూబ్‌నగర్ మ్యాప్‌లతో ప్రదర్శన ప్రారంభమైంది. కోహినూర్ వజ్రం, కేసీఆర్ అర్బన్ పార్కు, పిల్లలమర్రి, సస్పెషన్ బ్రిడ్జి, శిల్పారామం, ఐటీ టవర్, జోగుళాంబ ఆలయం, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ముఖ్యమంత్రి కేసీఆర్, జై భారత్, జై తెలంగాణ, మన మహబూబ్‌నగర్ చిత్రాలతో ప్రదర్శన ముగిసింది. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి, కలెక్టర్ రవినాయక్, ఎస్పీ నర్సింహా, పర్యాటక శాఖ ఎండీ మనోహర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేశ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, డీసీసీబీ వైస్ చైర్మన్ కొరమోని వెంకటయ్య, గొర్రెల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతయ్యయాదవ్, అదనపు కలెక్టర్ మోహన్‌రావు, అదనపు ఎస్పీ రాములు, పర్యాటక శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, నాయకులు రాజేశ్వరి, గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్యాలరీని ప్రారంభించిన డీఎస్ డీవో చంద్రకళ

నిజామాబాద్, ఆగష్టు 14:పార్టిషన్ హార్రర్ రిమెంబరెన్స్ డే పురస్కరించుకుని ఎస్ బిఐ నిజామాబాద్ మెయిన్ బ్రాంచ్ లో సోమవారం ఫోటో గ్యాలరీని ప్రదర్శించారు. ఈ గ్యాలరీని సోషల్ వెల్ఫేర్ డెవలప్ మెంట్ ఆఫీసర్ చంద్రకళ హాజరై ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలనుసారం 52 ఫోటో ఫ్రేమ్ లతో కూడిన ఫోటో గ్యాలరీ ప్రజల సందర్శనార్థం ఉంచారు..రెండు రోజుల పాటు ఉంటే ఈ ఫోటో గ్యాలరీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్ డీవో తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ బిఐ రీజినల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ బి. రవి, హెచ్ ఆర్ మేనేజర్ రాజన్న, ఎస్ బిఐ నిజామాబాద్ చీఫ్ మేనేజర్ నవీన్ దేశ్ పాండే, మేనేజర్ జి.శ్రీనివాస్, ఇతర సిబ్బంది, ఖాతారులు పాల్గొన్నారు.

# వెయ్యి కోట్లతో పద్మశాలి డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలి..

**-మంత్రి కెటీఆర్ కు చేనేత కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుజ్జ సత్యం వినతి**



హైదీరాబాద్ ఆగష్టు 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );పద్మశాలిల అభివృద్ధికి వెయ్యి కోట్లతో పద్మ డెవల ప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ చేనేత కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుజ్జ సత్యం చేనేత, జౌళి శాఖ, శాఖమున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ మంత్రి కెటిఆర్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. నేడిక్కడ మీడియా సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినపుడు 400 పైచిలుకు చేనేత సహకార సంఘాలు ఉండగా నేడు కేవలం 160 నుండి 170 సంఘాలు మాత్రమే వృత్తి కొనసాగిస్తూ అంపశయ్యపై విలవిల లాడుతున్నాయన్నారు. సహకార సంఘాల ఎన్నికలు జరిపించి ఆ వ్యవస్థని పునరుత్తేజం చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పద్మశాలి సమాజ అభ్యున్నతి కోసం, అన్ని రంగాల్లో ఎదుగుటకు 200 కోట్ల రూపా యల గ్రాంటును నైపుణ్యం, శిక్షణ కొరకు కేటాయించాలని కోరారు. జీవనోపాధి కోసం షరతులు లేని ఋణాలు, ఆర్థిక సాయం అందజేయాలని అన్నారు. ప్రభుత్వ ప్రయివేటు రంగాలలో ఉద్యోగ సాధనకై నైపుణ్యాల శిక్షణ అందజేయాలన్నారు. రాజకీయ నైపుణ్యాల శిక్షణ, భారత రాజ్యాంగం పట్ల సాధికారికత, లీడర్ షిప్, వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇప్పించాలని వినతి పత్రంలో మంత్రిని కోరినట్లు గుజ్జ సత్యం తెలిపారు.

## బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ముందంజ

**-తెలంగాణ అభివృద్ధి దేశానికే ఆదర్శం**

**-సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే పార్టీలో చేరికలు : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట రూరల్, ఆగష్టు 13 : రాష్ట్రం లో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అమలవుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై వివిధ పార్టీలకు చెందిన చాలా మంది కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట మండలం కమ్మపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెండ్యాల రవితో పాటు మరో 10 మంది ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రానున్న రోజుల్లో నర్సంపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పెద్ది హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ వల్లుబెల్లి రంగారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జిలు కోమాండ్ల గోపాల్‌రెడ్డి, వల్గుబెల్లి ప్రతాప్‌రెడ్డి, ఉప సర్పంచ్ మిట్టగడపల తిరుపతి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మిట్టగడపల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు దూపటి మధుసూదన్, సీనియర్ నాయకులు పెండ్యాల భిక్షపతి, పెండ్యాల మునేందర్, అల్లె రాజు, వల్గుబెల్లి మల్లారెడ్డి పాల్గొన్నారు.

**గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా**

నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండలంలోని క్లస్టర్ బాధ్యుడు కృష్ణచైతన్యరెడ్డి ఆధ్వర్యంలో అక్కల్‌చెడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పెద్ది కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. పార్టీలో చేరిన వారిలో ముత్యం యాకయ్య, ఒంటరి రాజు, శ్రీకాంత్, ఉప్పలయ్య, నర్సయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యులు రఫీ, మాజీ సర్పంచ్ భూక్యా కిషన్, తండా పెద్దలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాల్లో కొత్త వెలుగులు

**-వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**



వనపర్తి, ఆగష్టు 14: ఆర్టీసీ ఉద్యోగుల బాధలను గమనించిన సీఎం కేసీఆర్ సంస్థను ప్రభుత్వంలోకి విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని దీంతో ఆర్టీసీ ఉద్యోగ కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి జిల్లా పార్టీ కార్యాలయంలో ఆర్టీసీ ఉద్యోగులతో మంత్రి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధికి సంబంధించిన డ్యాకుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మీ అందరితో కలిసి మాట్లాడాలనే ఉద్దేశం తో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్లు, ఎంత మంది విసిగించినా ఓపికగా కండక్టర్లు ముఖంపై చిరునవ్వు తో విధులను నిర్వరిస్తూ ఉంటారని మంత్రి వివరించారు. అనంతరం ఆర్టీసీ ఉద్యోగులు తమ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు మంత్రి నిరంజన్‌రెడ్డిని గజమాలతో సన్మానించారు.

**పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలవాలి**

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచించారు. పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన మల్లికార్జున్ ఆధ్వర్యంలో కురుమ సంఘం నాయకులు 55మంది ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షం లో బీఆర్ఎస్‌లో చేరారు. ముందుగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు రావడంతో మంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏదుల రిజర్వాయర్ వద్ద నిర్వహించిన సంబురాలకు పెద్దమొత్తంలో రైతులు, కార్యకర్తలు, నాయకులు వచ్చి విజయవంతం చేసినందుకు వారికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ లో చేరిన వారిలో కురుమ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మల్లేశ్, చిన్న ఊశన్న, యాదయ్య, రాము, సాయన్న ఉన్నారు.

**అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బలిజపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమైఖ్య భవనాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న దోబిగాడ్ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఎర్రగట్టుతండాలో ఎస్టీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం దేశంలోనే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. సీఎం కేసీఆర్ ఇప్పటికే రైతులకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని, తాజాగా రూ.లక్ష లోపు రుణమాఫీ కూడా చేశామన్నారు. అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండారెడ్డి, పోలీస్ రాంరెడ్డిలతో పాటు మరో 20 మంది కాంగ్రెస్ నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి డాక్యుమెంటరీ ఫిలింను ఆయన ప్రజలతో కలిసి వీక్షించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నాయకులు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రాజాప్రకాశ్‌రెడ్డి, సర్పంచ్ జయంతి, ఎంపీటీసీ గిరమ్మ, నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ వేణుగోపాల్, ఉప సర్పంచ్ నాగేశ్, బీఆర్ఎస్ నాయకులు శశివర్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, జంగమాయిపల్లి బీఆర్ఎస్ నాయకులు కొండలు, తక్షశీలారెడ్డి ఉన్నారు.

# ముంపు బాధితులకు అండగా నిలుద్దాం

వరంగల్, ఆగష్టు 14:వరద ముంపు బాధితులకు ప్రజలంతా అండగా నిలువాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ 9వ డివిజన్‌లోని కాకతీయ కాలనీలో భారీ వర్షాలతో నష్టపోయిన వారికి నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సరం మొత్తంలో కురవాల్సిన వర్షం ఒకేరోజు కురవడంతో చారిత్రక ఓరుగల్లు నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమై ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. నగరవాసుల ఇక్కట్లను గమనించిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ వెంటనే స్పందించి సహాయ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారని, ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు, మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షిస్తూ అవసరమైన సామగ్రిని ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేశామని పేర్కొన్నారు. వరదల వల్ల ఇళ్లు ధ్వంసమైన వారు 'గృహలక్ష్మి'కి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

వర్షం కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల్లో బాధితులకు ప్రజలంతా బాసటగా నిలవాలని ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాసర్ పిలుపునిచ్చారు. ఆదివారం గ్రేటర్ 9వ డివిజన్‌లోని కాకతీయ కాలనీలో వరద బాధితులకు నిత్యావసర వస్తువులను చీఫ్ విప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఏడాది కాలంలో పడే వర్షం నగరంలో ఒకరోజులోనే పడడం వల్ల పెద్ద ఎత్తున ప్రజలకు ఇబ్బంది కలిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశం మేరకు స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు. బాధితులకు ఎన్‌డీఆర్ఎఫ్, రెస్క్యూ టీమ్స్ నిత్యావసర సామగ్రిని బాధితులకు అందించినట్లు తెలిపారు. బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు శౌరి రెడ్డి నాయకత్వంలో మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా సమన్వయం చేస్తూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాల్లో వరద బాధితులకు రూ.3,000 విలువ గల దోమతెరలు, ఇంటి పైకప్పుల కోసం టార్పాలిన్ కవర్లు, బకెట్, బ్రష్‌లు, నిత్యావసర వస్తువులు అందించినట్లు తెలిపారు. వరదల వల్ల ఇండ్లు కూలిపోయిన వారు గృహలక్ష్మి కింద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ పాషా, కార్పొరేటర్ చీకటి శారదా ఆనంద్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**కార్యకర్తల కుటుంబాలకు భరోసా**

న్యూశాయంపేట బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్త అనివార్య కారణాల వల్ల ప్రమాదానికి గురైతే వారి కుటుంబానికి పార్టీ భరోసాగా నిలుస్తోందని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గ్రేటర్ 31వ డివిజన్ లోని దీన్‌దయాళ్‌నగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వేకల రఘుపతి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా బాధిత కుటుంబానికి పార్టీ తరఫున మంజూరైన రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును కార్పొరేటర్ మామిండ్ల రాజుతో కలిసి చీఫ్ విప్ అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ పశ్చిమ నియోజక వర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# 40 దేశాలకు పైగా రాయబారులు, రాయబార కార్యాలయ అధికారులతో సమావేశమైన శ్రీ సోనోవాల్

న్యూఢిల్లీ, ఆగష్టు 14:కేంద్ర పోర్టులు, నౌకాయానం, జలమార్గాల శాఖ మంత్రి శ్రీ శర్బానంద సోనోవాల్ నివాసంలో 2023 ఆగష్టు 11వ తేదీన వివిధ దేశాల రాయబారులు సహా అంతర్జాతీయ దౌత్య రంగ ప్రతినిధుల సమావేశం జరిగింది. 40కి పైగా దేశాల రాయబారులు, హై కమిషనర్లు, డిప్యూటీ హై కమిషనర్లు, వాణిజ్య కమిషనర్లు, 23 మంది దౌత్యవేత్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. న్యూఢిల్లీలో 2023 సంవత్సరంలో జరుగనున్న భారత ప్రపంచ సాగర సదస్సు 2023పై (జిఎంఐఎస్ 2023) ఈ సమావేశంలో చర్చించారు.

ఆఫ్రికా, ఆసియాన్, సిఐఎస్ సహా విభిన్న ప్రాంతాల ప్రతినిధులు ఈ రాయబారుల సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో అమెరికా, అర్జెంటీనా, జర్మనీ, కెనడా, ఆస్ట్రేలియా, ఫిన్లాండ్, నార్వే, నెదర్లాండ్స్, రష్యా, మలేసియా, కతార్, మాల్దీవులు, జార్జియా, కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ కంట్రీస్ (సిఐఎస్) దేశాల రాయబారులు, హై కమిషనర్లు, చార్జ్ డి అఫైర్లు, ఇతర దౌత్యవేత్తలు పాల్గొన్నారు. వారంతా సాగర జలాల సహకారం విషయంలో తమ తమ దేశాల కట్టుబాటును ప్రకటించారు.

కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ సహాయ మంత్రి శ్రీ శ్రీపాద్ నాయక్; విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ రాజ్ కుమార్ రంజన్ సింగ్, విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీమతి మీనాక్షి లేఖి, విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ వి.మురళీధరన్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ సోనోవాల్ తన ప్రసంగంలో సాగర సంపద విషయంలో భారతదేశ విస్తృత సామర్థ్యం గురించి వివరించారు. "నేటి ప్రపంచీకరణ యుగంలో సాగర రంగం ఆర్థిక వృద్ధికి ప్రధాన కరదీపికగా ఉంది. వస్తుసేవలు, ఆలోచనలు సీమాంతరాలు దాటి విస్తరిస్తున్నాయి. భారతదేశానికి చెందిన పోర్టులు, జలమార్గాలు పరివర్తిత మార్పులు చెందుతున్నాయి. ప్రపంచ స్థాయిలో వాణిజ్యానికి చోదక శక్తులుగా ఉంటున్నాయి. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ ప్రారంభించిన "సాగర్ మాల" కార్యక్రమం పారిశ్రామిక, లాజిస్టిక్ కారిడార్లను పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్ కారిడార్లతో అనుసంధానం చేస్తూ కనెక్టివిటీ, నిర్వహణా సామర్థ్యాల మెరుగుదలకు దోహదపడుతోంది" అన్నారు.

భారతదేశం పోర్టులు, హార్బర్ల నిర్మాణం, నిర్వహణ రంగంలో 100% ఎఫ్ డిఐలను అనుమతిస్తున్నదని, దీన్ని పరిగణనలోకి తీసుకుని భారత సాగర రంగంలో గల పెట్టుబడి అవకాశాలను వెలికి తీయాల్సిన అవసరం ఉందని మంత్రి నొక్కి చెప్పారు. ఇందులో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యాలు కీలక పాత్ర పోషిస్తాయంటూ, పిపిపి విధానంలో ప్రధాన పోర్టుల్లో ఏర్పాటైన పిపిపి టెర్మినల్స్ ప్రస్తుతం 50% కార్గో రవాణా చేస్తున్నాయని ఆయన తెలియచేశారు.

కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ శాఖ కార్యదర్శి శ్రీ టికె రామచంద్రన్ మాట్లాడుతూ భారత సాగర రంగం సధించిన విజయాలను వివరించారు. ఆ రంగానికి గల సామర్థ్యాలను, పెట్టుబడుల రోడ్ మ్యాప్ ను కూడా ఆవిష్కరించారు. 2023 అక్టోబరు 17-19 తేదీల మధ్యన ఢిల్లీలోని ప్రగతి మైదాన్ లో జరుగనున్న జిఎంఐఎస్ 2023 వివరాలను తెలియచేస్తూ సుస్థిర సాగర పరిష్కారాలపై భారత్ కు గల కట్టుబాటును పునరుద్ఘాటించారు.

గత నెలలో ముంబైలో 3వ భారత ప్రపంచ సాగర సదస్సు కర్టెన్ రైజర్ అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రపంచ సాగర విభాగం నుంచి అద్భుతమైన స్పందన కనిపించింది.

భారత ప్రపంచ సాగర సదస్సు (జిఎంఐఎస్), 2023 :

భారత సాగర రంగంలో గల అవకాశాలు, సవాళ్లు తెలియచేయడంతో పాటు భారత సాగర విభాగంలో పెట్టుబడుల ఉద్దీపనకు దోహదపడడం లక్ష్యంగా పరిశ్రమ గణాంకాలన్నింటినీ ఒక చోటికి చేర్చే వేదిక జిఎంఐఎస్ 2023. గతంలో జరిగిన సదస్సుల వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశీయ, అంతర్జాతీయ భాగస్వాములు, ఇన్వెస్టర్లకు ఆ రంగంలో ఉన్న అవకాశాలు ఆవిష్కరించడం ఈ మూడో సదస్సు లక్ష్యం. ప్రపంచ యవనికపై భారత సాగర రంగం అస్తిత్వాన్ని నిరూపించడంతో పాటు దానికి గల సామర్థ్యాన్ని ఆవిష్కరించడం కోసం ఈ ఏడాది భారత సాగర సదస్సు స్థాయిని "ప్రపంచ భారత సాగర సదస్సు"గా మార్చారు. ఫిక్కి ప్రత్యేక పారిశ్రామిక భాగస్వామిగా ఈ సదస్సు ఢిల్లీలోని ప్రగతి మైదాన్ లో 2023 అక్టోబరు 17-19 తేదీల మధ్య జరుగనుంది.

## విద్యార్థినిని వేధించిన కీచక ప్రిన్సిపాల్ అరెస్ట్

హైదరాబాద్, ఆగష్టు 14:కాటేదాన్‌లో దారుణం జరిగింది. విద్యాబుద్ధులు నేర్పాల్సిన అధ్యాపకుడే విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. వికృత చేష్టలకు పాల్పడ్డాడు. విద్యార్థినులు ఈ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లడంతో.. వారు స్కూల్‌కు వచ్చి ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. ఆ తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ ఘటనలో వేధింపులకు పాల్పడిన ప్రిన్సిపాల్ గుర్రం శంకర్‌పై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో స్కూల్‌కు యాజమాన్యం సెలవు ప్రకటించింది.

కాటేదాన్‌లోని రాకేష్ విద్యా నికేతన్ స్కూల్‌లో గుర్రం శంకర్ అనే వ్యక్తి ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నాడు. 10వ తరగతి విద్యార్థినులతో అతను అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. వారి ముందు వికృత చేష్టలకు పాల్పడుతున్నాడు. అయితే ప్రిన్సిపాల్ తీరుతో విసిపోయిన పిల్లలు ఈ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. దాంతో విద్యార్థినుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. ప్రిన్సిపాల్ దురుసుగా సమాధానం చెప్పడంతో అతనిపై షీ టీమ్స్‌కు, మైలార్‌దేవ్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# యూఏఈ నౌకాదళంతో కలిసి ద్వైపాక్షిక 'నౌకాదళ సముద్ర భాగస్వామ్య విన్యాసాలు'లో పాల్గొన్న భారత నౌకాదళం



న్యూఢిల్లీ, ఆగష్టు 14:యూఏఈ నౌకాదళంతో ద్వైపాక్షిక 'నౌకాదళ సముద్ర భాగస్వామ్య విన్యాసాలు'లో పాల్గొనేందుకు, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ వెస్ట్రన్ ఫ్లీట్, రియర్ అడ్మిరల్ వినీత్ మెక్‌కార్తీ ఆధ్వర్యంలో, భారత నౌకాదళ నౌకలు ఐఎన్ఎస్ విశాఖపట్నం ఢ ఐఎన్ఎస్ త్రికండ్, ఈ నెల 08న దుబాయ్‌లోని పోర్ట్ రషీద్‌కు చేరుకున్నాయి.

రెండు దేశాల నౌకాదళాలు ఈ రోజు 'నౌకాదళ సముద్ర భాగస్వామ్య విన్యాసాలు' నిర్వహించాయి. వ్యూహాలు, విధానాలు, పరస్పర శిక్షణ ద్వారా రెండు నౌకాదళాల మధ్య అవగాహన, బంధాన్ని మెరుగుపరచడం లక్ష్యం.

పర్యటనలో భాగంగా, అబుదాబి నావల్ కమాండ్‌లో యూఏఈ నావల్ ఫోర్సెస్ డిప్యూటీ కమాండర్ బ్రిగేడియర్ అబ్దుల్లా ఫర్జ్ అల్ మెహైర్బీతో రియర్ అడ్మిరల్ మెక్‌కార్తీ సమావేశం అయ్యారు. పైరసీ, వస్తువుల అక్రమ రవాణా, మానవ రవాణా వంటి సవాళ్లను కలిసి ఎదుర్కోవడానికి, సముద్ర భద్రతను మెరుగుపరచడానికి, అవసరమైతే ఉమ్మడిగా 'మానవత సాయం & విపత్తు సహాయ కార్యకలాపాలు' చేపట్టడానికి అధికారులు ఇద్దరు నిర్ణయించారు.

యూఏఈలోని భారత రాయబారి శ్రీ సంజయ్ సుధీర్‌తోనూ రియర్ అడ్మిరల్ మెక్‌కార్తీ సమావేశం అయ్యారు.

భారత్ & యూఏఈ నౌకాదళాల విన్యాసాల గురించి, నేవీ-టు-నేవీ సహకారంపై ప్రణాళిక గురించి వివరించారు.

నౌకాదళ విన్యాసాల్లో భారత్‌కు చెందిన రెండు నౌకలు పాల్గొనడం, 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' కింద యూఏఈతో పెరుగుతున్న రక్షణ సంబంధాలకు సూచన అని రాయబారి శ్రీ సంజయ్ సుధీర్ అన్నారు.

కెప్టెన్ అశోక్ రావు నేతృత్వంలోని ఐఎన్ఎస్ విశాఖపట్నం, భారత నౌకాదళంలో ఉన్న అతి పెద్ద విధ్వంసకర నౌకల్లో ఒకటి.

మజగావ్ డాక్స్ లిమిటెడ్ దీనిని పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసింది. కెప్టెన్ ప్రమోద్ జి థామస్ నేతృత్వంలోని ఐఎన్ఎస్ త్రికండ్ అధునాతన స్టెల్త్ పరిజ్ఞానం ఉన్న యుద్ధనౌక.

దీని సేవలు 2013లో ప్రారంభమయ్యాయి. ప్రతి అంశంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన ఈ నౌక రాడార్లకు చిక్కకుండా, వేగంగా, బలంగా పని చేస్తుంది.

# అతి ఎక్కువ ఆసియా ఏనుగుల సంఖ్య కారణంగా జాతుల దీర్ఘకాలిక పరిరక్షణకు భారతదేశం ప్రధాన ఆధారం అని తెలిపిన శ్రీ భూపేందర్ యాదవ్

న్యూఢిల్లీ, ఆగష్టు 14:కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మరియు కార్మిక మరియు ఉపాధి మంత్రి శ్రీ.భూపేందర్ యాదవ్ పర్యావరణ శ్రేయస్సు మరియు సుస్థిరతను నిర్ధారించడానికి భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో జీవవైవిధ్య పరిరక్షణను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలని ఉద్ఘాటించారు. ఈ రోజు భువనేశ్వర్‌లో జరిగిన ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ ఆసియా ఏనుగుల్లో అత్యధిక జనాభా ఉన్నందున జాతుల దీర్ఘకాలిక పరిరక్షణకు భారతదేశం ప్రధాన ఆధారమని అన్నారు. ఏనుగుల సంరక్షణను కొత్త శిఖరాలకు చేర్చడంలో స్థానిక సంఘాలతో చురుకుగా పాల్గొనడం కీలకమని ఆయన నొక్కి చెప్పారు. మానవ సంక్షేమం మరియు ఏనుగుల సంరక్షణను సమన్వయం చేసేందుకు మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని శ్రీ యాదవ్ చెప్పారు.

పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎంఒఈఎఫ్‌సిసి), రైల్వే మంత్రిత్వ శాఖ, రాష్ట్ర అటవీ శాఖలు మరియు వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా వంటి జాతీయ సంస్థలు రైల్వే సంబంధిత ఏనుగుల యొక్క క్లిష్టమైన సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న సమిష్టి ప్రయత్నాలను మంత్రి హైలైట్ చేశారు. ఈ ప్రయత్నాలలో భాగంగా ఏనుగుల ఆవాసాల గుండా వెళుతున్న దేశంలోని రైల్వే నెట్‌వర్క్‌లో దాదాపు 110 క్లిష్టమైన స్ట్రెచ్‌లు గుర్తించబడ్డాయని చెప్పారు. శ్రీ యాదవ్ మాట్లాడుతూ ఈ క్లిష్టమైన విస్తీర్ణంలో రైల్వే సంబంధిత ఏనుగుల తాకిడిని తగ్గించడానికి బహుముఖ వ్యూహాలు ప్రణాళిక చేయబడ్డాయి. ఈ ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు నిర్మించడం, లోకో పైలట్‌లు ఢీకొనకుండా చూసేందుకు ట్రాక్‌ల వెంబడి వృక్షసంపదను తొలగించడం, ర్యాంప్‌లను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. దేశంలోని ఒడిశా మరియు ఇతర రాష్ట్రాల్లోని ట్రాక్‌ల వెంబడి సాంకేతికత ఆధారిత చొరబాట్లను గుర్తించే వ్యవస్థను పునరావృతం చేయడానికి రైల్వే మంత్రిత్వ శాఖ ఆలోచిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

ఏనుగుల అక్రమ రవాణాను నిరోధించడానికి దేశంలోని అన్ని బందీ ఏనుగుల జన్యురూపాన్ని మ్యాప్ చేయడానికి మంత్రిత్వ శాఖ చేపట్టిన కొత్త చొరవను శ్రీ యాదవ్ హైలైట్ చేశారు.

మంత్రిత్వ శాఖ తొలిసారిగా దేశవ్యాప్తంగా ఎలిఫెంట్ రిజర్వ్‌ల నిర్వహణ సమర్థత మరియు మూల్యాంకనాన్ని చేపట్టడం ప్రారంభించిందని మంత్రి తెలిపారు. దేశంలోని నాలుగు ఏనుగుల సంఖ్య ఉన్న ప్రాంతాలలో నాలుగు ఏనుగు రిజర్వ్‌ల నిర్వహణ ప్రభావ మూల్యాంకన ప్రక్రియను ప్రయోగాత్మకంగా గుర్తించడం జరిగిందని ఆయన చెప్పారు. ఎలిఫెంట్ రిజర్వ్‌లలో ఉత్తమ పద్ధతులను ప్రామాణీకరించడంలో మరియు ప్రచారం చేయడంలో ఇది ఒక ప్రధాన ముందడుగు అని మంత్రి అన్నారు. దేశంలో ఎలిఫెంట్ రిజర్వ్ నెట్‌వర్క్ గత రెండేళ్లలో 33 ఎలిఫెంట్ రిజర్వ్‌లతో కూడిన 76,508 కిమీ2 నుండి 80,777 కిమీ 2కి పెరిగిందని ఆయన తెలిపారు.

ప్రధాన ప్రసంగం తరువాత శ్రీ యాదవ్ గజ్ సాథీ మరియు మానవ ఏనుగుల సంఘర్షణను నిర్వహించడంలో ముందున్న ఇతర ఫ్రంట్‌లైన్ ఓప్రపంచ ఏనుగుల దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రాజెక్ట్ ఎలిఫెంట్ రూపొందించిన ఎలిఫెంట్ కారిడార్ ఆఫ్ ఇండియా నివేదికను మంత్రి విడుదల చేశారు. ఏనుగు శ్రేణి రాష్ట్రాలలోని రాష్ట్ర అటవీ శాఖల సమన్వయంతో భారతదేశంలోని అన్ని ఇండెంటిఫైడ్ ఏనుగు కారిడార్‌ల యొక్క భూధృవీకరణ యొక్క ఫలితం ఈ నివేదిక. ఈ నివేదికలో దాదాపు రెండేళ్లపాటు సమిష్టి కృషి ఉంది. భారతదేశం అంతటా ఉన్న 150 ఏనుగు కారిడార్‌లకు సంబంధించిన వివరాలను సంబంధిత మ్యాప్‌లు ఈ నివేదికలో ఉన్నాయి. ఈ నివేదిక భారతదేశంలోని ఏనుగు కారిడార్‌లకు ముఖ్యమైన సూచన మాన్యువల్‌గా ఉపయోగపడుతుంది. స్థానిక ప్రజలతో ప్రతికూల పరస్పర చర్యలను నివారించేందుకు ఏనుగుల సంచారానికి ఆటంకం లేకుండా ఈ కారిడార్‌లను నిర్వహించడానికి మరియు రక్షించడానికి తగిన చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక సహాయం చేస్తుంది. భారతదేశంలోని మొత్తం 33 ఎలిఫెంట్ రిజర్వ్‌ల గురించి ప్రాథమిక సమాచారాన్ని అందించడానికి రూపొందించిన అట్లాస్ ఆఫ్ ఎలిఫెంట్ రిజర్వ్స్ ఆఫ్ ఇండియాకు చెందిన రెండవ వెర్షన్‌ను కూడా శ్రీ యాదవ్ విడుదల చేశారు.

ఏనుగుల సంరక్షణ మరియు నిర్వహణ రంగంలో అత్యుత్తమ సేవలందించినందుకు గాను అవార్డు గ్రహీతలకు మంత్రి గజ్ గౌరవ్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్టాత్మక గజ్ గౌరవ్ అవార్డులు (1) అలెఫ్‌నగర్ జాయింట్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ కమిటీ, పశ్చిమ బెంగాల్ (2) (లేట్) శ్రీ. బిశ్వరాజన్ పాణిగ్రాహి, (మాజీ) ఒడిశాలోని ధెంకనాల్ శ్రేణిలో అతని శ్రేష్టమైన సేవలకు రక్షణ దళం (3) శ్రీ. పీతాంబర గౌడ, వాచర్, ఒడిశాలోని కోరాపుట్ సర్కిల్‌లోని రాయగడ ఫారెస్ట్ డివిజన్‌కు చెందిన ఎలిఫెంట్ స్క్వాడ్, (4) శ్రీ. దీపక్ శర్మ, ఫారెస్ట్ గార్డ్, అసిస్టెంట్ గజ్ యాత్రా బృందం, మహాసముండ్ ఫారెస్ట్ డివిజన్, ఛత్తీస్‌గఢ్, మరియు (5) డాక్టర్.మీర్జా వసీం, వెటర్నరీ అధికారి, బందీపూర్ టైగర్ రిజర్వ్, కర్ణాటక అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ.అశ్విని కుమార్ చౌబే, కేంద్ర సహాయ మంత్రి, శ్రీ. ప్రదీప్ కుమార్ అమత్, ఒడిశా ఎఫ్ఈ మరియు సిసి మంత్రి, అటవీ శాఖ డైరెక్టర్ జనరల్ మరియు ప్రత్యేక కార్యదర్శి శ్రీ చంద్రప్రకాష్ గోయల్‌తో పాటు ఎంఒఈఎఫ్‌సిసి సీనియర్ అధికారులు మరియు అదనపు డైరెక్టర్ జనరల్ (పిటిడిఈ) మరియు సభ్య కార్యదర్శి (ఎన్‌టిసిఏ) డాక్టర్ సత్యప్రకాష్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే ఒడిశా ప్రభుత్వ ఎఫ్ఈడిసిసి అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ. సత్యబ్రత సాహు మరియు ఒడిశా చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ శ్రీ సుశీల్ కుమార్ పొప్లి మరియు రాష్ట్ర అటవీ శాఖ సీనియర్ అధికారులు, వివిధ ఏనుగుల శ్రేణి రాష్ట్రాలకు చెందిన చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్‌లు, ప్రఖ్యాత ఏనుగు నిపుణులు మరియు స్థానిక సంఘాల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ప్రపంచ ఏనుగుల దినోత్సవ వేడుకల అనంతరం శ్రీ యాదవ్ అధ్యక్షతన ప్రాజెక్ట్ ఎలిఫెంట్ యొక్క 19వ స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఏనుగుల సంరక్షణ మరియు నిర్వహణ ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

భూమిపై అత్యంత ప్రసిద్ధ జాతులలో ఒకదానిని పరిరక్షించడంలో మానవజాతి యొక్క సామూహిక ప్రతిజ్ఞను పునరుద్ఘాటించడానికి ప్రతి సంవత్సరం 12 ఆగస్టు ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఏనుగు దినోత్సవంగా జరుపుకుంటారు. భారతదేశంలో ఏనుగులు జాతీయ వారసత్వ జంతువులుగా పరిగణించబడుతున్నాయి మరియు మన సంస్కృతిలో లోతుగా పాతుకుపోయాయి.

# సార్వత్రిక ఎన్నికల బరిలో ప్రియాంక గాంధీ : రాబర్ట్ వాద్రా

న్యూఢిల్లీ, ఆగష్టు 14: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తన భార్య, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ (ఖతీతిఎజీనినిజీ ఉజీనిటప్రతి) పోటీ చేయాలని వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా ఆకాంక్షించారు. ఆమె లోక్‌సభలోకి వస్తే ప్రజలు సంతోషిస్తారన్న వాద్రా ప్రియాంక గాంధీని యూపీలోని అమేధి లేదా సుల్తాన్‌పూర్ నుంచి బరిలో నిలపాలని కోరారు. ప్రియాంక ముందు పార్లమెంట్‌లో అడుగుపెడితే ప్రజలు సంతోషిస్తారని, అమేధి లేదా సుల్తాన్‌పూర్ ఎక్కడ పోటీ చేస్తే బాగుంటుందని అధిష్టానం భావిసుందో ఆ స్థానం నుంచి ఆమెను ఎన్నికల బరిలో నిలపాలని అన్నారు.

ప్రియాంక గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. కాంగ్రెస్ కంచుకోటగా పేరొందిన అమేధిలో 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని బీజేపీ నేత, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఓడించారు. ఇక సుల్తాన్‌పూర్ నుంచి కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత మేనకా గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ప్రియాంక గాంధీ స్టార్ క్యాంపెయినర్‌గా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నారని కష్టపడి పనిచేస్తున్న ఆమె సేవలను హైకమాండ్ గుర్తించాలని వాద్రా పేర్కొన్నారు. తాను రాజకీయాల్లో ప్రియాంకను అనుసరిస్తానని, తన కంటే ముందు ప్రియాంక గాంధీ పార్లమెంట్‌లో అడుగుపెట్టాలని కోరుకుంటానని చెప్పారు. ప్రియాంక కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితం కాబోరని పార్లమెంట్‌లోనూ అడుగుపెట్టేలా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని వాద్రా పేర్కొన్నారు.

# ఒక జిల్లా ఒక ఉత్పత్తి' 'ఓడీఓపీ వాల్' ప్రారంభం



న్యూఢిల్లీ, ఆగష్టు 14:'ఓడీఓపీ వాల్' ప్రారంభించేందుకు 'ఒక జిల్లా ఒక ఉత్పత్తి' (ఓడీఓపీ), 'దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్' (డే-ఎన్ఆర్ఎల్ఎం) కార్యక్రమాలు చేతులు కలిపాయి. నిన్న, 'ఓడీఓపీ వాల్'ను కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని గ్రామీణ జీవనోపాధి విభాగం అదనపు కార్యదర్శి శ్రీ చరణ్‌జీత్ సింగ్ ప్రారంభించారు. భారతీయ హస్తకళల విశిష్టతను ప్రపంచానికి చాటాలన్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను సాకారం చేసేందుకు, ఈ కలయికను మరో ముందడుగుగా అభివర్ణించారు.

కేంద్ర వాణిజ్యం ఉ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పరిశ్రమలు ఉ అంతర్గత వాణిజ్య ప్రోత్సాహ విభాగం (డీపీఐఐటీ) కింద 'ఒక జిల్లా ఒక ఉత్పత్తి' (ఓడీఓపీ) కార్యక్రమం ప్రారంభమైంది. దేశంలోని అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేయడం ద్వారా దేశం, ప్రజలు స్వావలంబనతో ఉండేలా తీర్చిదిద్దాలన్న ప్రధాన మంత్రి దార్శనికతను నిజం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమం కింద ప్రతి జిల్లా నుంచి ఒక ప్రత్యేక ఉత్పత్తిని ఎంపిక చేస్తారు. ఆ ఉత్పత్తికి బ్రాండింగ్ కల్పించి ప్రచారం చేస్తారు. దేశవ్యాప్తంగా చేనేత, హస్తకళలు సహా వివిధ రకాల ఉత్పత్తులను ఈ కార్యక్రమం కోసం ఎంపిక చేస్తారు.

కేంద్ర గ్రామీణ జీవనోపాధి విభాగం సంయుక్త కార్యదర్శులు శ్రీమతి స్మృతి శరణ్, శ్రీమతి స్వాతి శర్మ, డైరెక్టర్ శ్రీ రాఘవేంద్ర ప్రతాప్ సింగ్, ఉప కార్యదర్శి శ్రీమతి నివేదిత ప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ రమణ్ వాధ్వా, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన ఇతర అధికారులతో పాటు డీపీఐఐటీ డైరెక్టర్ సుప్రియ దేవస్థలి, కేంద్ర వాణిజ్యం ఉ పరిశ్రమల మంత్రిత్వ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అన్ని జిల్లాల్లో ప్రాంతం పేరుతో ప్రాచుర్యం పొందిన వివిధ హస్తకళలు, చేనేత, వ్యవసాయ ఉత్పత్తులు సహా వివిధ ఉత్పత్తులను ఈ సహకారం కింద గుర్తిస్తారు. వాటి ప్రత్యేక లక్షణాలు, సాంస్కృతిక ప్రాముఖ్యతను ప్రోత్సహిస్తారు. వినియోగదార్లను ఆకర్షించడం, అమ్మకాలు పెంచడం, సరస్ ఉత్పత్తుల వినియోగాన్ని విస్తృతం చేయడం, గ్రామీణ ఎస్‌జీహెచ్ మహిళలు రూపొందించిన స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ఈ సహకారం లక్ష్యం.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను వేగవంతం చేయాలి -జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

## -తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలి
## -స్వీప్ కార్యక్రమాలను విస్తృతం చేయాలి
## -స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

సంగారెడ్డి, ఆగష్టు 14: (నేటినిజం ప్రతినిధి):ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ఆయా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత



అధికారులకు ఆదేశించారు. సోమవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా దళిత బంధు, బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం, ఓటరు నమోదు , స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. బీసీ కుల వృత్తుల వారికి దశలవారీగా ఆర్థిక సాయం ఇస్తారని, మిగిలిన అర్హుల జాబితా లో రెండవ విడత పంపిణీకి సిద్ధం చేయాలన్నారు.ఆయా ప్రక్రియ మొత్తం ఈ నెల 21 లోగా పూర్తి కావాలని తెలిపారు. మొదటి విడత ఇచ్చిన లబ్ధిదారుల నివేదిక ప్రభుత్వానికి పంపాలన్నారు. రెండవ విడత దళిత బంధు మంజూరీ కి క్షేత్రస్థాయి వెరిఫికేషన్ పూర్తి చేసి, అర్హుల జాబితాను జిల్లా మంత్రి ఆమోదానికి పంపాలన్నారు. ఆమోదం పొందిన వాటికి పరిపాలన మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు నియోజకవర్గ ప్రత్యేక అధికారుల తో సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గృహలక్ష్మి పథకం కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని ఆయా టీములు క్షేత్ర పరిధిలో పరిశీలించాలన్నారు. ఆర్డీవోలు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు టీంలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అర్హత ఉన్న దరఖాస్తులను అప్లోడ్ చేయాలని సూచించారు. గుర్తించిన లబ్ధిదారులకు హౌస్ సైట్ పట్టాల పంపిణీకి త్వరితగతిన ఏర్పాట్లు చేయాలన్నారు. జీవో 58 ,59 పెండింగ్ దరఖాస్తుల వెరిఫికేషన్ వంద శాతం పూర్తి కావాలని స్పష్టం చేశారు. ఓటరు నమోదు, మార్పులు చేర్పులు తొలగింపు తదితర ఫారాలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. వచ్చిన దరఖాస్తులు పరిష్కరించిన వాటికి సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని ఏఈఆర్ఓలకు సూచించారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ లవద్దకు వెళ్లి ర్యాప్ డంగా పరిశీలించాలన్నారు. స్వీప్ కార్యక్రమాలను విస్తృతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ నగేష్, ఆయా శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గం అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 67 దరఖాస్తులు - అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

## -ప్రజావాణి అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి



సంగారెడ్డి, ఆగస్టు14 (నేటినిజం ప్రతినిధి): వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రజావాణినిలో ఇస్తున్న ఆర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి డిఆర్ఓ నగేష్ తో కలిసి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వివిధ శాఖలకు వచ్చిన ఆర్జీల ను పరిశీలించి త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 67 దరఖాస్తులు రాగా, 27 దరఖాస్తులు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, 40 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించిన వి ఉన్నాయి.

అర్జీ దారులలో ఎక్కువగా బిసిలకు, మైనారిటీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం మంజూరీకి, దళిత బంధు , గృహలక్ష్మి పథకం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్ల మంజూరు కోసం దరఖాస్తులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నగేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల నడకదారిలో ఆంక్షలు ప్రారంభం .. జంతువులకు ఆహారం వేస్తే కఠిన చర్యలు ..

తిరుపతి, ఆగష్టు 14:తిరుమల నడకదారిలో ఆంక్షలను నేటి నుంచి అమలు చేస్తున్నారు.. భక్తులు గుంపులు గుంపులుగా వెళ్లేలా నియంత్రిస్తున్నారు.. అలాగే పిల్లలను మధ్యాహ్నం రెండు గంటల తర్వాత కాలిబాటలో అనుమతించడం లేదు.. ఈ నేపథ్యంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, భక్తుల ప్రాణ రక్షణే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు. అలిపిరి కాలినడక మార్గంలో చిరుత సంచారం నేపథ్యంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. కనుమ రహదారుల్లో జంతువులకు ఆహారం పెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెట్ల మార్గంలో చెత్త వేసే దుకాణాల యాజమానులపై చర్యలు ఉంటాయన్నారు.

30 మీటర్లు దూరం కనపడేలా మెట్ల మార్గంలో ఫోకస్ లైట్లతో పాటు 500 ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు.

మెట్లమార్గంలో కంచె (ఫెన్సింగ్) ఏర్పాటుకు తితిదే సిద్ధంగా ఉందని.. ఈ మేరకు అటవీశాఖకు ప్రతిపాదనలు పెట్టామన్నారు. అయితే, ఏం చేయాలన్నా అటవీశాఖ ఆంక్షలు కఠినంగా ఉన్నాయన్నారు.

అలాగే మెట్ల మార్గంలో వచ్చే భక్తులను అప్రమత్తం చేయనున్నట్లు ఛైర్మన్ తెలిపారు. దారిపొడవునా సూచిక బోర్డులు, లఘుచిత్రాలు ప్రదర్శిస్తామన్నారు. 12 ఏళ్లలోపు పిల్లలను కాలినడక మార్గంలో ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకే అనుమతిస్తామని వివరించారు. పెద్దలకు రాత్రి 10 గంటల వరకు అనుమతి ఉంటుందన్నారు. కనుమ రహదారుల్లో ద్విచక్రవాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తున్నట్లు వెల్లడించారు. అటవీశాఖలో సిబ్బంది నియామకానికి అవసరమైన నిధులను తితిదే సమకూరుస్తుందని వివరించారు. దివ్యదర్శనం టోకెన్లు తీసుకున్న భక్తులను కాలినడక మార్గంతో పాటు ఏ దారిలో వచ్చినా అనుమతిస్తామన్నారు.

## కంచె వల్ల ఉపయోగం లేదు: శాంతిప్రియ

మరోవైపు తిరుమల నడకదారిలో వైల్డ్ లైఫ్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయనున్నట్లు అటవీ శాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియ పాండే తెలిపారు. ఇవాళ పట్టుబడిన చిరుత డీఎన్ఏ, రక్తం, వెంట్రుకలు నమూనా సేకరించినట్లు వివరించారు. నమూనా ద్వారా అది మనిషిని తిన్నదా? లేదా? అని నిర్ధారిస్తామన్నారు. నడకదారిలో కంచె ఏర్పాటు కుదరదని.. దాని వల్ల ఉపయోగం లేదన్నారు. చెట్లను ఎక్కే చిరుత కంచెను సులువుగా దాటగలదన్నారు.

# మేనేజ్‌మెంట్ లోపాలపై చర్చించే హక్కు ప్రతి ఉద్యోగికి ఉంటుంది: మద్రాస్ హైకోర్టు

చెన్నై, ఆగష్టు 14: మేనేజ్‌మెంట్ నిర్ణయాల్లో లోపాలుంటే చర్చించే హక్కు ప్రతి ఉద్యోగికి ఉంటుందని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. మేనేజ్‌మెంట్ నిర్ణయాలతో ఏ ఉద్యోగికైనా సమస్యలు ఉంటే వాటిని వాట్సాప్ గ్రూప్‌లో వ్యక్తపర్చడం తప్పేమీ కాదని పేర్కొంది. అంతమాత్రాన దాన్ని క్రమశిక్షణా రాహిత్యం కింద లెక్కగట్టడం సబబు కాదని వ్యాఖ్యానించింది. సంస్థ పరువు తీసేలా, లేదంటే సంస్థకు నష్టం జరిగేలా ఉద్యోగి చర్యలు ఉన్నప్పుడు మాత్రమే సంస్థకు అతనిపై చర్యలు తీసుకునే హక్కు ఉందని తేల్చిచెప్పింది.

తమిళనాడులో గ్రామ బ్యాంకు ఉద్యోగికి క్రమశిక్షణ రాహిత్యం పేరుతో అతను పనిచేసే బ్యాంకు ఇచ్చిన చార్జి మెమో చెల్లదని కొట్టివేస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

వివరాల్లోకి వెళ్తే.. తమిళనాడు గ్రామ బ్యాంకులో లక్ష్మీనారాయణన్ అనే వ్యక్తి గ్రూప్-బి ఆఫీస్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఇటీవల బ్యాంకు మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలను తప్పుపడుతూ ఓ వాట్సాప్ గ్రూప్‌లో ఆయన మెసేజ్ పెట్టాడు. ఆ మేసేజ్ మేనేజ్‌మెంట్ దృష్టికి వెళ్లడంతో లక్ష్మీనారాయణన్‌పై సీరియస్ అయ్యింది. మేనేజ్‌మెంట్ తీసుకునే పరిపాలనాపరమైన నిర్ణయాలను ఎగతాళి చేయడం క్రమశిక్షణా రాహిత్యంగా పేర్కొంటూ లక్ష్మీనారాయణన్‌కు చార్జి మెమో జారీచేసింది. దాన్ని లక్ష్మీనారాయణన్ మద్రాస్ హైకోర్టులో సవాల్ చేశాడు. సోమవారం లక్ష్మీనారాయణన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన మద్రాస్ హైకోర్టు.. పిటిషనర్‌కు అనుకూలంగా తీర్పు చెప్పింది.

# జిల్లాలో ఆగస్టు 24 వరకు గాంధీ చిత్రం ఉచిత ప్రదర్శన - డిఆర్ఓ నగేష్



సంగారెడ్డి, ఆగస్టు 14 (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో ఆగస్టు 16 నుండి 24 వరకు మహాత్మా గాంధీ చలన చిత్రాన్ని జిల్లాలోని 12 థియేటర్లలో ఉచితంగా ప్రదర్శించనున్నట్లు డిఆర్ఓ నగేష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ లో అదనపు ఎస్పి అశోక్ తో కలిసి గాంధీ చలనచిత్ర ప్రదర్శన పై సంబంధిత శాఖల అధికారులు, సినిమా థియేటర్ల యజమానులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూభారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14 నుండి 24 వరకు రాష్ట్రం లోని అన్ని సినిమా థియేటర్ లలో జాతిపిత మహాత్మాగాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని తెలిపారు. 2022 లో వజ్రోత్సవాల ప్రారంభ సమయం లో కూడా విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే విధంగా గాంధీ చిత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉచితంగా ప్రదర్శించగా, జిల్లాలోని విద్యార్థులు వీక్షించారన్నారు. ముగింపు ఉత్సవాల సందర్భంగా కూడా దేశ స్వాతంత్ర్యం కోసం శాంతియుతంగా పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే చిత్రాన్ని విద్యార్థులతో పాటు, వారి తల్లిదండ్రులు, ప్రజలు కూడా ఉచితంగా వీక్షించ వచ్చని పేర్కొన్నారు. జిల్లాలో ఆగస్టు,16 నుండి 24 వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని తెలిపారు. 20 వ తేదీ ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని చెప్పారు. థియేటర్ల నిర్వహకులు, విద్యాశాఖ, రవాణా శాఖ, పోలీసు శాఖ సమన్వయంతో ఈ చిత్ర ప్రదర్శనలను విజయవంతం చేయాలని కోరారు. సంగారెడ్డిలో గల సితార, నటరాజ్, రుక్మిణి థియేటర్ లలో, జహీరాబాద్ లో గల ఎస్.వి. సినీ మాక్స్, శ్రీ మోహన్ టాకీస్, మహేశ్వరి థియేటర్ లలో, సదాశివ పేటలో జ్యోతి, మహేశ్వరి థియేటంస్లో, నారాయణఖేడ్ లో శ్రీ వెంకటేశ్వర థియేటర్, బొల్లారంలో జ్యోతి థియేటర్, పటాన్చెరు లో శివరంజని డీలక్స్, ఆర్ సి పురంలో జ్యోతి థియేటర్ లలో జాతిపిత మహాత్మా గాంధీ చలన చిత్ర ప్రదర్శన ఉంటుందని తెలిపారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ప్రజలు ,యువత చిత్ర ప్రదర్శనను ఉచితంగా వీక్షించాలని కోరారు. రోజువారి షెడ్యూల్ మేరకు ఏ థియేటర్ కు ఏ స్కూల్ నుండి ఎంతమంది పిల్లలు వెళ్తుంది ముందుగా దియేటర్ యజమానులకు తెలియజేయాలన్నారు. విద్యార్థులను థియేటర్ల వద్దకు తీసుకెళ్ళి క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరేలా అన్ని చర్యలు తీసుకోవాలని డీఈఓ కు సూచించారు. ఆయా థియేటర్ల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని అదనపు ఎస్పీని కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి అశోక్, ట్రైనింగ్ సెంటర్ అదనపు ఎఎస్పీ రాములు నాయక్, డీఈవో వెంకటేశ్వర్లు, డి పి ఆర్ ఓ విజయ లక్ష్మి, సినిమా థియేటర్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయతో చంద్ర బాబు భేటి

సిమ్లా ఆగష్టు 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హిమాచల్‌ప్రదేశ్ పర్యటనలో బిజిబిజీగా గడుపుతున్నారు. తన సతీమణి భువనేశ్వరితో కలిసి బాబు హిమాచల్ టూర్‌కు వెళ్లారు. పర్యటన ముగించుకొని తిరిగొస్తూ తెలుగు వ్యక్తి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను హర్యానా రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. బాబు దంపతులకు గవర్నర్, ఆయన సతీమణి బండారు వసంత రాజ్‌భవన్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు, భువేశ్వరికి శాలువా కప్పి, కృష్ణుడి విగ్రహాన్ని గవర్నర్ దంపతులు అందజేశారు. సుమారు అరగంటకు పైగా బాబు-దత్తన్న చర్చించుకున్నారు. గవర్నర్ ఆరోగ్యంపై బాబు ఆరాతీశారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల రాజకీయాలపై కూడా చర్చ జరిగినట్లు తెలియవచ్చింది. ఈ భేటీకి సంబంధించి హర్యానా రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుంది - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్



సంగారెడ్డి, ఆగస్టు 14 (నేటినిజం ప్రతినిధి): పటాన్ చెరువు నియోజకవర్గం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు పోషక విలువల కోసం అందిస్తున్న రాగిజావ తాగేందుకు శాశ్వత గ్లాసులను ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల సౌజన్యంతో నీలం మధు ముదిరాజ్ పంపిణీ చేశారు, విద్యార్థుల భవిత ఎంతో ముఖ్యమైనదని దీనికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సౌకర్యాలు సమకూరుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి తోడుగా తన వంతు సహకారంగా శాశ్వత గ్లాసులు విద్యార్థులకు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని కన్న తల్లిదండ్రులకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు. అనంతరం ఎన్ఎంఆర్ యువసేన మహిళ విభాగం కార్యాలయం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుండ్ల మహేందర్రెడ్డి, శంకర్, కృష్ణ, మహేష్, నాగరాజు, సురేష్, రాజు, సాయి, యాదగిరి, శాహిని, విజయ, విద్యార్థులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విశాల్ షాపింగ్ మాల్ లో సినీ నటులు నేహా శెట్టి, కార్తికేయ సందడి



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 14:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని విశాల షాపింగ్ మాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పట్టు శారీస్ విభాగంను సినీ నటీ నేహా శెట్టి, హీరో కార్తికేయ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీనటి నేహా శెట్టి, హీరో కార్తికేయ మాట్లాడుతూ విశాల షాపింగ్ మాల్ లో పట్టు శారీస్ విభాగంను ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. విశాల షాపింగ్ మాల్ లో అన్ని రకాల వస్త్రాలు లభిస్తున్నాయని, విశాల షాపింగ్ మాల్ మరింత ప్రజా ఆదరణ పొందాలని అన్నారు. కాగా నేహా శెట్టి, కార్తికేయను చూడడానికి భారీ ఎత్తున ప్రజలు షాపింగ్ మాల్ కు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి-రాజు, కౌన్సిలర్స్, నాయకులు, షాపింగ్ మాల్ యజమానులు వేముల దేవయ్య, లక్ష్మి, శ్రీనివాస్, విష్ణు, వెంకన్న పాల్గొన్నారు.

# రూ.62 కోట్లతో రుద్రంగి గ్రామాభివృద్ధి -ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 14:(నేటనిజం ప్రతినిధి): రుద్రంగిలో రూ.50 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రమేష్ బాబు సోమవారం భూమి పూజ చేసి పణులని ప్రారంభించారు.

రు. 3 లక్షలతో గంగ పుత్రులు భవన నిర్మాణ బ్యాలెన్స్ పని, రూ.40.70 లక్షలతో మండల వనరుల కేంద్ర భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ. 6 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి భవనాన్ని ప్రారంభించారు. అనంతరము కళ్యాణ లక్ష్మి చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రుద్రంగి గ్రామంలో మిగిలి వున్న రోడ్ల, డ్రెయిన్ల త్వరలో నిధులు మంజూరీ కానున్నాయని, ప్రధాన రోడ్డు త్వరలో పూర్తి కానున్నాదని, రోడ్డుకు అవసరం అయిన డ్రైన్ నిర్మిస్తాం అని, అంబేద్కర్ నుండి ఇందిరా స్టాట్యు వరకు హనుమాన్ టెంపుల్ మీదుగా బీటీ రోడ్ నిర్మిస్తామన్నారు. డబల్ బెడ్ రూం, బీసీ, దళిత, మైనారిటీ బందులను పారదర్శకంగా ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగం స్వరూప, జెడ్పిటిసి గట్ల మీణయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాన్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE MACT-CUM I ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT SECUNDERABAD**
**M.V.O.P. NO.897 OF 2022**

Between:
**V. Siromani & Others** ...Petitioners
**And**
**Ch. Laxmaiah & Others** ...Respondents

To
R2- Krishna Reddy Nomula, S/o. Anantha Reddy Nomula, Aged: major, Occ: Owner of the crime vehicle, R/o. H.No. 19-2-78/4, Tadban, Bahadurpura, Bahadurpura S.O. Hyderabad.

Please take notice that the above named petitioner filed the above case, claiming compensation for Death of M. Vijay Krupakar, S/o. M. Venkaiah, in the accident that occurred 29.08.2022 due to the rash and negligent driving of driver of the crime vehicle **DCM B.No. TS 12- UC-9704** against you. You are here by summoned to appear before this Hon'ble court in person or through your counsel on **16-08-2023** at 10.30 A.M. and the case is posted for your appearance and counter on the above said date, failing which, matter will be decided against you as per Law.

(BY ORDER OF THE HON'BLE COURT)

**J. RAMESH**
**M.A, LL.M**
Advocate
Off: Plot No.75, New Bhavani Nagar Road No.4
Boduppal, Medchal-Malkajgiri Dist.
Cell: 9948374599

# ఏపి లో ఎండ తీవ్రతతో పగటి పూట ఉష్ణోగ్రతలు అధికం

## –రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక

అమరావతి ఆగష్టు 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రాష్ట్రంలో ఎండ తీవ్రతతో పగటి పూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదు అవుతున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీనికి ఉక్కపోత కూడ తోడవ్వడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంది. వాతావరణంలోని మార్పుల వల్ల ఈ పరిస్థితి నెలకొందని స్పష్టం చేసింది. ఈ అధిక ఉష్ణోగ్రత, ఉక్కపోత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మామూలుగా అయితే మే నెల నుంచి ఆగష్టు వరకు ఆంధ్రప్రదేశ్ వాతావరణంపై సోలార్ రేడియేషన్ ప్రసరణ ఎక్కువగా ఉంటుందని తెలిపింది. అయితే భూమి ఉపరితలం పైకి వచ్చే సూర్యకిరణాల ప్రసరణ వర్షాకాలంలో ఉండే మేఘాల కారణంగా వేసవితో పోలిస్తే ఎండ తీవ్రత తక్కువగా ఉంటుంది. కానీ ప్రస్తుతం ఏపీ పైభాగంలో మేఘాలు తక్కువగా ఏర్పడటంతో సూర్యుడి నుంచి నేరుగా కిరణాలు పడటం వల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని పేర్కొంది. దీంతో ప్రజలకు అసౌకర్యంతో కూడిన వాతావరణం రాష్ట్రంలో ఏర్పడుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ చెప్పుకొచ్చిం ది.ప్రస్తుతం ఏపీలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. పైగా వానాకాలంలో వర్షాలు కురిసిన దాఖాలు పెద్దగా కనిపించలేదు. జూలై నెలలో రాష్ట్రంలో అక్కడక్కడా వర్షాలు కురిశాయి తప్ప ఆశించిన స్థాయిలో మాత్రం వానలు పడలేదు. వాస్తవానికి ఆగస్టు నెలలో వర్షాలు విస్తారంగా కురవాలి. కానీ అలాంటి పరిస్థితులు రాష్ట్రంలో కనిపించడం లేదు. పైగా భానుడు భగభగ మండిపోతుండడంతో ప్రజలు వేడితో అల్లాడిపోతున్నారు.

# గ్రూప్-3 దరఖాస్తుల సవరణకు అవకాశం

హైదరాబాద్, ఆగష్టు 14: గ్రూప్–3 దరఖాస్తుల సవరణకు టీఎస్‌పీఎస్సీ అవకాశం కల్పించింది. ఈ నెల 16 నుంచి 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అభ్యంర్థులు తమ దరఖాస్తులను ఎడిట్ చేసుకోవచ్చు. ల1388 గ్రూప్–3 పోస్టులకు 5,36,477 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఒక్కో ఉద్యోగానికి సగటున 394 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అక్టోబర్‌లో గ్రూప్–3 పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంది.రాష్ట్రంలోని వివిధ శాఖల్లో గ్రూప్–3 కేటగిరీలో 1,375 ఉద్యోగాల భర్తీకి గతేడాది డిసెంబర్ 30న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. గ్రూప్–3లో కొత్తగా మరో 13 ఉద్యోగాలను జతచేస్తూ ఈ ఏడాది జూన్ నెలలో టీఎస్‌పీఎస్సీ ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం.. ఇరిగేషన్ విభాగం, ఐ అండ్ కాడ్‌లో కొత్తగా మరో 13 ఉద్యోగాలను జత చేస్తున్నట్టు తెలిపింది. కొత్తగా కలిపిన ఉద్యోగాలతో కలిపితే మొత్తం గ్రూప్–3 ఉద్యోగాల సంఖ్యం 1388కి పెరిగింది.

# వన్య మృగాల దాడి నేపథ్యంలో టీటీడీ హై లెవెల్ కమిటీ సమావేశం

తిరుపతి ఆగష్టు 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: వన్య మృగాల దాడి నేపథ్యంలో కాలినడకన వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏం చేయాలో చర్చించినట్లు టీటీడీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి తెలిపారు. తిరుపతి పద్మావతి అతిథి గృహంలో టీటీడీ హై లెవెల్ కమిటీ సమావేశం అయింది. నడకదారుల్లో చిరుతల దాడి నేపథ్యంలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి, టీటీడీ ఈవో ధర్మారెడ్డి, అటవీ శాఖ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.ఉదయం 5 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మాత్రమే చిన్నపిల్లలతో వెళ్లే వారికి అనుమతి ఇవ్వాలని టీటీడీ నిర్ణయించింది. అలాగే సహాయంగా ఊతకర్ర ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు ఫూట్ రోడ్‌లో ద్విచ్రకవాహనాలు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అలాగే భక్తులను గుంపులు.. గుంపులుగా పంపాలని నిర్ణయించారు. నడకదారిలో జంతువులకు తినుబండారాలు ఇవ్వకూడదని భక్తులకు సూచించారు. అలాగే హోటల్స్ వ్యర్థాలు కూడా ఎక్కడపడితే అక్కడ వేయకుండా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఇక 500 ట్రాప్ కెమెరాలు, డ్రోన్స్ వినియోగించాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది.

# మహిళా ప్రొఫెషనల్స్ కోసం కెరీర్ ఎనేబుల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన లిండే

న్యూఢిల్లీ, ఆగష్టు 14:లిండే, ప్రముఖ గ్లోబల్ ఇండస్ట్రియల్ గ్యాస్ కంపెనీ, ఇటీవలే ఎన్‌కోర్ – విశ్రాంతి తర్వాత తమ వృత్తిని పునఃప్రారంభించాలనుకునే మహిళా నిపుణుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఒక ప్రోగ్రామ్ ను ప్రారంభించింది.

ఎన్‌కోర్ ప్రోగ్రామ్ ప్రస్తుతం కెరీర్ విరామంలో ఉన్న మరియు నైపుణ్యం మెరుగుపరచుకోవాలని చూస్తున్న మరియు తిరిగి శిక్షణ పొందాలని చూస్తున్న మహిళా నిపుణుల ప్రతిభను మరియు సామర్థ్యాన్ని వెలికితీయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్‌కోర్ శిక్షణా కార్యక్రమం శ్రామికశక్తిలో లింగ సమానత్వం మరియు చేరికను పెంపొందించడానికి కంపెనీ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

ఈ ప్రోగ్రామ్ కార్యకలాపాలు, పంపిణీ, అమ్మకాలు మరియు ఫైనాన్స్ వంటి వివిధ డొమైన్‌లలో లీనమయ్యే అభ్యాస అనుభవాన్ని అందిస్తుంది. శిక్షణ కాలంలో, పార్టిసిపెంట్లు వారి పురోగతిని ట్రాక్ చేయడానికి మార్గదర్శకత్వం, గైడెన్స్ మరియు సాధారణ మూల్యాంకనాలను అందుకుంటారు. ప్రోగ్రామ్ ఆచరణాత్మకమైన, ప్రయోగాత్మకంగా నేర్చుకోవడాన్ని నొక్కి చెబుతుంది, వాస్తవ ప్రపంచ ప్రాజెక్ట్‌లు మరియు అసైన్‌మెంట్‌ల ద్వారా పార్టిసిపెంట్లు విశ్వాసాన్ని పొందేందుకు మరియు వారి నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి వీలు కల్పిస్తుంది.

కెరీర్ విరామం తీసుకున్న మహిళలకు, పనికి తిరిగి వెళ్ళడం తరచుగా సవాలుగా మారుతుంది. ఎన్‌కోర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ వివిధ కారణాల వల్ల వర్క్‌ఫోర్స్ నుండి తాత్కాలికంగా వైదొలిగిన ఈ మహిళా నిపుణుల సామర్థ్యాన్ని మరియు నైపుణ్యాలను ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తుంది.

దరఖాస్తుదారులు ప్రోగ్రామ్‌కు అర్హత సాధించడానికి వారి విశ్రాంతికి ముందు కనీసం 3 సంవత్సరాల పని అనుభవం కలిగి ఉండాలి.

''భారతదేశంలోని లిండేలో ఎన్‌కోర్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు మేము చాలా సంతోషిస్తున్నాము'' అని – నీతా చక్రవర్తి, ఊఖీ హెడ్, లిండే – ఇండియాలోని అన్నారు, "మేము లింగ సమతౌల్యాన్ని సృష్టించడానికి మరియు ప్రగతిశీలతను పెంపొందించడానికి మరియు మరింత సమగ్ర పద్ధతులను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నందున ఎన్‌కోర్ కీలకమైన చొరవ. సంస్కృతి. మేము మహిళా నిపుణులకు మద్దతుగా ఒక పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేసాము. అభ్యర్థులకు శిక్షణ మరియు నైపుణ్యం కోసం మేము ఎదురు చూస్తున్నాము. మా వైవిధ్య నియామక పద్ధతులు ప్రపంచ ఉత్తమ వద్ధతులను అనుసరిస్తాయి, ఎందుకంటే మేము మరింత లింగ–వైవిధ్యమైన, కలుపుకొని ఉన్న కంపెనీగా నిరంతరం అభివృద్ధి చెందుతున్నాము.

ఎన్‌కోర్ ట్రైనింగ్ ప్రోగ్రాం అనేది కెరీర్‌లో విరామం తీసుకున్న పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిగ్రీలు, డిప్లొమాలు లేదా అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు కలిగి ఉన్న వయస్సు గల మహిళలకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రోగ్రామ్ పార్టిసిపెంట్లు వారి నైపుణ్యాలను రిఫ్రెష్ చేయడంలో మరియు వారి జ్ఞానాన్ని నవీకరించడంలో సహాయపడే లక్ష్యంతో 12–18 నెలల పాటు సమగ్ర ఉద్యోగ శిక్షణను అందిస్తుంది.

భారతదేశంలోని ప్రముఖ పారిశ్రామిక వాయువుల కంపెనీలలో లిండే ఒకటి. లిండే కార్యాలయంలో వైవిధ్యం మరియు ఇంక్లూజివ్ నుపెంపొందించడానికి అంకితం చేయబడింది. ఎన్‌కోర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం ద్వారా, సంస్థ లింగ సమానత్వం మరియు శ్రామికశక్తిలో మహిళల అభివృద్ధికి తన నిబద్ధతను బలోపేతం చేస్తుంది.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఉచిత వైఫై సేవలు

## – జర్నలిస్టులకు అండగా ఉండటమే టీజేఎఫ్ లక్ష్యం

## – టియూడబ్ల్యుజే(టీజేఎఫ్)జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ



ఖమ్మం, ఆఆగష్టు 14 (నేటినిజం ప్రతినిధి): జర్నలిస్టుల సౌకర్యార్థం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన ఉచిత వైఫై సేవలను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రారంభించారు. టియూడబ్ల్యూజే (టిజెఎఫ్) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన ఉచిత వైఫై విస్తృత సేవలను జర్నలిస్టులకు అందుబాటులోకి తీసుకువచ్చేందు కు జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి స్విచ్ ఆన్ చేసి సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఇంటర్ నెట్ ఎంతో అవసరమని అన్నారు. జర్నలిస్టులకు అవసరమయ్యే రీతిలో 150 ఎంబిపిఎస్ స్పీడ్, అన్ లిమిటెడ్ వంటి సేవలను వినియోగంలోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. అత్యంత వేగం గల ఇంటర్ నెట్ సేవలను జర్నలిస్టులకు అందుబాటులోకి తీసుకొచ్చి వారి అవసరాలకు అనుగుణంగా యూనియన్ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులకు అవసరమయ్యే మౌలిక వసతులు, ఆటవిడుపుగా ఉండేందుకు క్యారమ్స్ బోర్డులు, ఆహ్లాదకరంగా ఉండేందుకు పూల మొక్కల ఏర్పాటు వంటి వసతులను ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి విషయంలో జర్నలిస్టులకు అండగా ఉండడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా జర్నలిస్టుల సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా ప్రెస్ క్లబ్ ను దిన దినాభివృద్ధి చేయడం సంతోషదాయకమని, ప్రెస్ క్లబ్ కమిటీని అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలకు యూనియన్ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, నగర ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి అశోక్, నాయకులు పొన్నెబోయిన పానకాలరావు, హుస్సేన్, కృష్ణారావు, ప్రభాకర్ రెడ్డి, రోసిరెడ్డి, అంతోటి శ్రీనివాస్, వెంపటి నాయుడు, ఆర్.కే, మోహన్, ఉపేందర్, భూక్య శ్రీనివాస్, మురళి, నాగేశ్వరావు, గుండు శ్రీను, రామచంద్రరావు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, గణేష్ , కరీం తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్ల క్రికెట్ కెరీర్‌కు తెర.. రిటైర్మెంట్ ప్రకటించిన ఇంగ్లండ్ బౌలర్



న్యూఢిల్లీ, ఆగష్టు 14:ఇంగ్లండ్ క్రికెట్ టీం నుండి ఇవ్వాల (సోమవారం) మరో ఆటగాడు రిటైర్మెంట్ ప్రకటించాడు. గడిచిన నెల రోజుల వ్యవధిలో ఇంగ్లండ్ జట్టు నుండి ఇది నాలుగో రిటైర్మెంట్ ఎనౌన్స్ మెంట్. మూడుసార్లు యాషెస్ విజేతగా నిలిచిన ఇంగ్లండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్టీవెన్ ఫిన్ ఇవ్వాల (సోమవారం) రిటైర్మెంట్ ప్రకటించాడు.

ఫిన్ 2010, 2016 మధ్య ఇంగ్లండ్ తరపున 36 టెస్ట్ మ్యాచ్‌లలో 30.4 సగటుతో 125 వికెట్లు తీశాడు. 34 ఏళ్ల అతను ఇంగ్లండ్ తరపున 69 వన్డేలు, 21 20-20 అంతర్జాతీయ మ్యాచ్‌లు కూడా ఆడాడు.

అయితే వివిధ గాయాల కారణంగా, ఫిన్ ఇంగ్లాండ్ జట్టు నుండి తప్పుకున్నాడు. జూలై 2022 జరిగిన రెడ్-బాల్ క్రికెట్ ఆడలేదు. "నేను గత 12 నెలలుగా నా శరీరంతో పోరాడుతున్నాను.. ఇక దానితో పోరాడలేక ఓటమిని అంగీకరించాను" అని ఫిన్ చెప్పాడు. దీర్ఘకాల మోకాలి సమస్య నుండి కోలుకోవడానికి అతని ప్రయత్నంలో.. అతని 18 సంవత్సరాల కెరీర్‌కు తెర దించవలసి వచ్చింది.

# ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలకపాత్ర: జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్




ఖమ్మం, ఆఆగష్టు 14 (నేటినిజం ప్రతినిధి): ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులకు కలెక్టర్ మూడోవ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా సెక్టార్ అధికారుల నియామకం చేసి, వారికి శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. సెక్టార్ అధికారులు రిటర్నింగ్ అధికారులకు కేటాయించబడతారన్నారు. సెక్టార్ అధికారులు, రిటర్నింగ్ అధికారికి క్షేత్ర స్థాయిలో కళ్ళు, చెవుల వంటి వారన్నారు. ఒక్కో రిటర్నింగ్ అధికారి క్రింద 20 నుండి 30 సెక్టార్లు వుంటాయని, ఒక్కో సెక్టార్ అధికారికి 10 నుండి 20 పోలింగ్ కేంద్రాల పరిధి ఉంటుందని అన్నారు. సెక్టార్ అధికారులకు ఎన్నికల సమయంలో మెజిస్టీరియల్ అధికారాలు ఇస్తారన్నారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించాలని వసతులు, ఓటర్లకు అనుకూలతలు పరిశీలించాలని అన్నారు. తమ పరిధిలోని ప్రాంతంలో సోషల్, కమ్యూనిటీ, పొలిటికల్, లా అండ్ ఆర్డర్ పరిస్థితులు ఎలా ఉన్నాయో చూడాలన్నారు. బూత్ లెవల్ అధికారులు, తహసీల్దార్, ఎంపిడివో, ఎస్హెచ్ఓ లను పరిచయం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించి, సమస్యలు చర్చించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంతో ముఖ్యమని, ఎన్నికలకు ఎలక్టోరల్, ఇవిఎం, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ సిబ్బంది కీలకమని కలెక్టర్ అన్నారు. ప్రతి ఎన్నికలు క్రొత్తగానే చూడాలని, ఏ దశలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకూడదని, ప్రతి దశను సీరియస్ గా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ, ఇవిఎం ల నిర్వహణ పై సెక్టార్ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించి, ఇవిఎంలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి,అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఖమ్మం, కల్లూరు ఆర్డీవో గణేష్ అశోక్ చక్రవర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, మాస్టర్ ట్రయినర్ కె.శ్రీరామ్, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' రిలీజ్ డేట్ లాక్.. బాక్సాఫీస్ వద్ద ఆ సినిమాతో పోటీ



హైదరాబాద్, ఆగష్టు 14:చాలా కాలంగా ఎదురుచూస్తున్న చిత్రం మిస్ శెట్టి మిసెస్ పోలిశెట్టి మూవీ రిలీజ్ డేట్ వచ్చేసింది. మూవీ మేకర్స్ మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కొత్త విడుదల తేదీని ప్రకటిస్తూ ఓ కొత్త వీడియో ఢ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. నవీన్ పోలిశెట్టి, అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మూవీకి మహేష్ బాబు దర్శకత్వం వహించారు.కాగా, జఎ క్రియేషన్స్ బ్యానర్ పై తెరకెక్కుతున్న ఈ సినిమా ఆగస్ట్ 4న విడుదల కావాల్సి ఉండగా, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా వాయిదా పడింది. ఇక సెప్టెంబర్ 7 న రిలీజ్ కానున్నట్టు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాకి రధన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# సూర్యుడిపై ఇస్రో కన్ను - నవంబర్ లో ఆదిత్య 1 ప్రయోగం

బెంగుళూరు, ఆగష్టు 14: చంద్రుడి అధ్యయనం కోసం ఇటీవలే చంద్రయాన్–3 స్పేస్‌క్రాఫ్ట్‌ను కూడా ప్రయోగించింది. ప్రస్తుతం ఆ స్పేస్‌క్రాఫ్ట్ చంద్రుడి కక్ష్యలో ఉంది. ఇక ఇప్పుడు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో చరిత్రకు శ్రీకారం చుడుతోంది. త్వరలో సూర్యుడి అధ్యయనం కోసం ఆదిత్య ఎల్–1 మిషన్‌ను చేపట్టనున్నది. అయితే ఆదిత్య ఎల్–1 మిషన్‌కు చెందిన ఫోటోలను సోమవారం ఇస్రో అప్‌డేట్ చేసింది.

బెంగుళూరులో తయారైన ఆ శాటిలైట్ ఇప్పుడు శ్రీహరికోటకు చేరుకున్నది. తొలిసారి సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఇస్రో సమాయాత్తమైంది. అయితే సెప్టెంబర్ మొదటి వారంలో ఆదిత్య ఎల్–1ను ప్రయోగించే అవకాశాలు ఉన్నాయి.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.